తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : గద్దం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

మంగళవారం

27 ఫిబ్రవరి 2024

సంపుటి : 01


సంచిక :270

పేజీలు : 8

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna


## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో

# భారీ గోల్‌మాల్

- ఈ కేసులో తీగ లాగితే డొంక కదిలింది
- బయటకొస్తున్న నమ్మలేని నిజాలు
- ఆసుపత్రి సిబ్బందితో పాటు, ప్రజాప్రతినిధుల పీఏల పాత్ర
- అసలు దీని వెనక ఎవరు ఉన్నారు?

తరంగాలు-హైదరాబాద్ :

తెలంగాణా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీలో భారీ గోల్‌మాల్ జరిగింది. ఈ కేసులో తీగ లాగితే డొంక కదిలింది. నమ్మలేని నిజాలు బయటకు వస్తున్నాయి. ఈ స్కాంలో పెద్ద పేర్లు కూడా వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంలో ఆసుపత్రి సిబ్బందితో పాటు, ప్రజాప్రతినిధుల పీఏల పాత్ర ఉందని తెలుస్తోంది. కేవలం పీఏలే ఉన్నారా లేక ఎమ్మెల్యేల పాత్ర కూడా ఉందా అనే కోణంలో విచారిస్తున్నారు. 200 కోట్ల రూపాయలు గోల్ మాల్ అయినట్టు అంచనా. తెలంగాణలో మరో కుంభకోణం వెలుగులోకి వచ్చింది. సీఎం రిలీఫ్ ఫండ్ పేరుతో పెద్ద మొత్తంలో అక్రమాలకు పాల్పడినట్లుగా విచారణంలో తేలింది. మిర్యాలగూడలో బయటపడ్డ కేసులో తీగ లాగిన అధికారులకు, నమ్మలేని నిజాలు తెలిశాయి. సీఎం రిలీఫ్ ఫండ్ నగదు కోసం నకిలీ పేషెంట్‌లను రూపొందించడమే కాకుండా తప్పుడు బిల్లులు పెట్టుకొని పెద్ద మొత్తంలో నగదు స్వాహా చేసినట్లుగా తేలింది. నకిలీ బిల్లు సృష్టించి లక్షలు కొద్దీ డబ్బులు స్వాహా చేసినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలోని రెండు ఆస్పత్రుల్లో బాధితులకు వైద్య చికిత్స అందించకుండానే చేయించినట్లు నకిలీ బిల్లులు సృష్టించారు. వైద్యం చేయకపోయినా చేయించినట్టు నకిలీ బిల్లులు సృష్టించిన ఖమ్మంలోని వినాయక మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రితో పాటు మిర్యాలగూడలో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌పై కేసు నమోదు చేశారు. నల్గొండకు చెందిన జ్యోతి, లక్ష్మి, దిరావత్, శివపై కేసు నమోదు చేశారు పోలీసులు. నిరుపేదలకు ఉచితంగా వైద్య చికిత్సను అందించడం కోసం ఆరోగ్య పథకాలతో పాటు ఇతర సదుపాయాలను కూడా కల్పిస్తున్నాయి. వాటిల్లో ఒక సీఎం రిలీఫ్ ఫండ్. నిరుపేదలకు ఉచిత వైద్య చికిత్సను


-మిగతా 2 లో


# ఖమ్మం ఎంపీ బరిలో మల్లు నందిని



- జిల్లా కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు మల్లు నందిని వైపే మొగ్గు
- 1300 కిలోమీటర్ల పాదయాత్ర చేసి కాంగ్రెస్ పార్టీ విజయంలో కీలకపాత్ర పోషించిన బట్టి విక్రమార్క...
- రాజ్యసభ సభ్యుల ఎంపిక సైతం విదేయతనే ప్రామాణికంగా చూసిన ఏఐసీసీ..
- జిల్లాలో నిరంతరం సేవ కార్యక్రమాలతో మల్లు నందిని ప్రయాణం...
- మల్లు కుటుంబం అది నుండి కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ తోనే అనుబంధం..
- జిల్లా లో మల్లు కుటుంబానికి ఎనలేని అభిమానులు,కార్యకర్తలు తోడుగా ఉన్నారు...
- ఖమ్మం సహా మరి కొన్ని సీట్లలో అభ్యర్థుల పై నిర్ణయానికి వచ్చిన కాంగ్రెస్...


3 లో


## జూన్ 9న గ్రూప్-1 ప్రిలిమ్స్ టీఎస్‌పీఎస్సీ వెల్లడి

తరంగాలు-హైదరాబాద్

రాష్ట్రంలో గ్రూప్-1 పోస్టుల భర్తీకి జూన్ తొమ్మిదిన ప్రిలిమినరీ రాతపరీక్షలను నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) నిర్ణయించింది. ఈ మేరకు టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి నవీన్ నికోలస్ సోమవారం ఒక


-మిగతా 2 లో


## ఇప్పుడు మాట్లాడుకోవాల్సింది వాస్తవాలే !



- అదుపుతప్పి నోరు జారితే ఇండ్ల ముట్టడి, తరిమికొట్టుడే..
- గతంలో దోపిడీ పాలకులకు ప్రస్తుత ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు ఎక్కడిది?
- వెసులుబాటు లేకుండా బెదిరిస్తున్నారంటే మీరు కటకటాల్లోకి వెళ్ళడం మరి ఖాయమైనట్లే
- హామీలు నెరవేర్చని మీరు నేరాన్ని అంగీకరించడమే తరువాయి కాదా?
- సామాజిక రాజకీయ విశ్లేషకులు : వడ్డేపల్లి మల్లేశం

తరంగాలు-డెస్క్ :

బాధ్యతలకు నిలబడినప్పుడే హక్కులకై ప్రశ్నించే అధికారం ఎవరికైనా ఉంటుంది. ఈ రాజనీతిని కనీసం అర్థం చేసుకోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల అధికారానికి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బెదిరించడం అంటే ఎంత అవివేకమో మనం అర్థం చేసుకోవాలి. అదే సందర్భంలో పరిపాలన, పాలకుల ధర్మాలు, రాజనీతి, గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదిన్నర సంవత్సరాల పాటు చేసిన దోపిడీ, పాలన విస్మరించిన హామీలు, రాచరిక పోకడ, గడీల పాలన మనం అర్థం చేసుకోవాల్సి ఉందిమ. అదే సందర్భంలో వాస్తవాలు మాట్లాడితేనే నేరస్తులు ఎవరో, శిక్షార్హులెవరో,


-మిగతా 2 లో




## ఎంపీగా పోటీ చేసి తీరుతా

తరంగాలు-హైదరాబాద్ :

ఎంపీగా పోటీ చేసి తీరుతానని కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్ హనుమంతరావు స్పష్టం చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. ఖమ్మంలో చాలా సంవత్సరాలుగా పని చేస్తున్నానని... ఖమ్మం ప్రజలపై జరిగిన ప్రతి అన్యాయానికి వ్యతిరేకంగా పోరాటం చేశానని తెలిపారు. ఖమ్మం నుంచి పోటీ చేయాలని అక్కడి క్యాడర్ అడుగుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం తన కంటే


-మిగతా 2 లో


# టార్గెట్ ఏ రూ.10 వేల కోట్లు

- ఖజానా పూడ్చుకునేందుకు సర్కారు కసరత్తు
- తెరపైకి మరోసారి పెండింగ్ దరఖాస్తులు
- మార్చి 31 వరకు కటాఫ్ గడువు
- ఎల్‌ఆర్ఎస్ కింద 25. 44 లక్షల అప్లికేషన్లు
- దేవాదాయ, వక్ఫ్, ప్రభుత్వ, కోర్టు కేసులున్న భూములకు వర్తించదని వెల్లడి

తరంగాలు హైదరాబాద్

అనుమతి లేని లేఅవుట్ల క్రమబద్ధీకరణకు గత ప్రభుత్వం ఎల్‌ఆర్ఎస్ పథకాన్ని తీసుకొచ్చింది. 2020లో ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు చిన్న, మద్యతరగతి ప్రజల నుంచి మొదలుకుని రియల్టర్ల వరకు పోటీ పడ్డారు. ఆగస్టు 31 నుంచి అక్టోబర్ 31 వరకు రెండు నెలల పాటు ఎల్‌ఆర్ఎస్ దరఖాస్తులను స్వీకరించారు. రాష్ట్రంలో అన్ని పంచాయతీలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల నుంచి దాదాపు 25.44 లక్షల మంది అప్లికేషన్లు సమర్పించారు.


-మిగతా 2 లో




## అభ్యర్థుల ఎంపికలో ఆచితూచి అడుగులు



తరంగాలు-అమరావతి :


జనసేన - తెలుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థులను ప్రకటించినప్పటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా జనసేనలో అసంతృప్తి సెగలు భగ్గుమంటున్నాయి. ఏపీలోని 175 స్థానాల్లో జనసేనకు 24 స్థానాలు కేటాయించగా.. ఐదు చోట్ల అభ్యర్థుల్ని ప్రకటించారు. కేవలం 24 స్థానాలే తీసుకోవడంపై తీవ్ర అసంతృప్తిలో ఉన్న జనసేన కేడర్.. సీట్ల కేటాయింపులో తీవ్ర అన్యాయం జరుగుతోందని రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తోంది. జిల్లాల వారీగా పరిస్థితి ఏంటో.. ఒకసారి చూద్దాం..!! ఉమ్మడి కృష్ణా జిల్లాలో మొత్తం మూడు స్థానాల్లో జనసేన సీట్లు ఆశించగా ఇప్పటికే పెడనలో


-మిగతా 2 లో


## ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు ఊరట

- పరువు నష్టం కేసులో తప్పును అంగీకరించిన కేజ్రీవాల్..
- చర్యలు తీసుకోవద్దని సుప్రీం కోర్టు ఆదేశం

తరంగాలు-ఢిల్లీ : 2018 పరువు నష్టం కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు ఊరట లభించింది. యూట్యూబర్ ధ్రువ్ రాథీ వీడియోను రీట్వీట్ చేసిన కేసులో కేజ్రీవాల్‌పై ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోవద్దని ట్రయల్ కోర్టును సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. ఈ మేరకు కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్ విచారణను సుప్రీంకోర్టు వాయిదా వేసింది.



# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో భారీ గోల్‌మాల

-మెదటి తరువాయి

ఆరోగ్య శ్రీ ద్వారా అందిస్తున్నాయి. అయితే కొన్ని వ్యాధులకు అధికంగా ఖర్చు చేయాల్సి ఉంటుంది. అవి ఆరోగ్య శ్రీ పరిధిలోకి రావు అప్పుడు అటువంటి వారికీ ఉపయోగపడే మరొక పథకం సీఎం రిలీఫ్ ఫండ్. 2018లోనే రాష్ట్ర అసెంబ్లీకి ముందస్తు ఎన్నికలకు ముందు అప్పటి ఎమ్మెల్యేల సన్నిహిత అనుచరులకు నియోజకవర్గానికి 20 మంది చొప్పున ఎలాంటి మెడికల్ బిల్లులు లేకుండా రూ.10 లక్షల నుంచి రూ.15 లక్షల వరకు చెక్కులను అందించారు. దీంతో ఈ వ్యవహారంలో రూ.200 కోట్లు దుర్వినియోగం అయినట్టు అంచనా వేస్తున్నారు.

**- అసలు దీని వెనక ఎవరు ఉన్నారు?**

ఏ విధంగా ముఖ్యమంత్రి సహాయనిధిని దుర్విని యోగం చేశారు? ఎవరి ఆదేశాలతో ఈ తతంగం నడిపించారనే దానిపై ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం అంతర్గతంగా విచారిస్తున్నది. గత ప్రభుత్వ హయాంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ పెద్ద సంఖ్యలోనే జరిగినది. అయితే అర్హులైన పేదలు రూ.లక్షల్లో పెట్టుకున్న బిల్లులకు రూ.50 వేల లోపే చెక్కుల రూపంలో అందగ, ఎలాంటి బిల్లులు లేకుండా రూ.లక్షల్లో ఎమ్మెల్యేలకు దగ్గరగా ఉన్నోళ్లకు అందజేశారు. సాధారణంగా ప్రయివేటు ఆస్పత్రుల్లో చికిత్స చేయించుకున్న పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తుంది. ఇందుకోసం తెల్ల రేషన్ కార్డు ఉన్న పేదలు స్తోమతకు మించి ప్రయివేటు హాస్పిటళ్లలో ఖర్చు పెట్టి చికిత్స చేయించుకుంటే అందుకు సంబంధించిన పూర్తి బిల్లులను ప్రభుత్వా నికి సమర్పించాల్సి ఉంటుంది. ముందుగా బాధితులు ఎమ్మెల్యేకు దరఖాస్తు చేసుకుంటే వారు సీఎంవోకు పంపుతారు. అక్కడ సీఎంఆర్ఎఫ్ సెక్షన్‌లో కమిటీ పరిశీలించి ఆర్థిక సాయం మంజూరు చేస్తుంది. ఆ తరువాత మూడు లేదా నాలుగు నెలలకు చెక్కులను ఎమ్మెల్యేల చేతుల మీదుగా బాధితులకు అందజేస్తారు. అయితే 2018లో మూడు వేలకు పైగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల్లో లక్షలాది రూపాయలు అధికార పార్టీ ఎమ్మెల్యేల దగ్గరకు వెళ్లాయి. వారు ప్రత్యేకంగా సూచించిన పేర్లకే రూ.10 లక్షలు రూ.15 లక్షల దాకా సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందినట్టు తెలిసింది. వడ్డించే వాడు మనవాడైతే అవినీతికి పాల్పడాలనుకునే వాళ్లకు అడ్డదార్లు ఎన్నో వుంటాయి. సి.ఎం. రిలీఫ్ ఫండ్ నుంచి కూడా నొక్క వచ్చని అప్పట్టి పాలకులు నిరూపించారు. అలా అప్పనంగా డబ్బులు నొక్కేసేందుకు నకిలీ రోగులను సృష్టించడమే కాకుండా తప్పుడు బిల్లులు పెట్టి కుంభకోణానికి తెరతీశారు.

# ఎంపీగా పోటీ చేసి తీరుతా

-మెదటి తరువాయి

ఎక్కువ కష్టపడ్డ వాళ్ళు ఉన్నారా? అని ప్రశ్నించారు. ఇండియాలో తనకంటే ఎక్కువ తిరిగే నాయకుడు ఉన్నారా? అని అడిగారు. "రేవంత్‌పై నాకు నమ్మకం ఉంది. నేనేం తప్పు చేశాను. నన్ను ఎందుకు పక్కన పెట్టారు. కొత్తగా వచ్చిన వాళ్ళు టికెట్లు అడిగితే నా లాంటి సీనియర్ల పరిస్థితి ఏంటి? గత ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులన్నీ తొలగించాలి. లాస్ట్ టైం కూడా నాకు అన్యాయం జరిగింది. మొన్నటి ఎన్నికల్లో రేవంత్, నేనే ఎక్కువ తిరిగాము. మిగతా నాయకులంతా నియోజకవర్గాలకే పరిమితమయ్యారు. నేను ఎంతో మంది నాయకులను తయారు చేశాను. చిన్న వయసులో ఉన్నానని నాకు సీఏం పదవి ఇవ్వకుండా పక్కన పెట్టారు. రేవంత్‌కు నేను సపోర్ట్ చేశాను. ఇకపై కూడా చేస్తాను" అని ఆయన అన్నారు. మోదీకి సముద్రం లోపలికి వెళ్లి పూజలు చేయడానికి టైం ఉంది కానీ మణిపూర్ వెళ్ళడానికి టైం లేదని విమర్శించారు. ఏం ఉద్దరించారని సంకల్ప యాత్ర చేస్తున్నారని ప్రశ్నించారు. రాముడ్ని తామే పుట్టించామని సెంటిమెంట్ రెచ్చగొడుతున్నారన్నారు. దేవుడి పేరుపై ఓట్లు సంపాదించాలని బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు.

# జూన్ 9న గ్రూప్-1 ప్రిలిమ్స్ టీఎస్‌పీఎస్సీ వెల్లడి

-మెదటి తరువాయి

ప్రకటన విడుదల చేశారు. 563 గ్రూప్-1 పోస్టుల భర్తీకి ఈనెల 19న గ్రూప్-1 నోటిఫికేషన్‌ను జారీ చేసిన విషయం తెలిసిందే. 503 గ్రూప్-1 పోస్టుల భర్తీకి 2022, ఏప్రిల్ 26న ఇచ్చిన నోటిఫికేషన్‌ను రద్దు చేసిన సంగతి విదితమే. ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతున్నదని ఆ ప్రకటనలో తెలిపారు. వాటి సమర్పణకు వచ్చేనెల 14వ తేదీ వరకు తుది గడువున్నది. పాత నోటిఫికేషన్‌లో దరఖాస్తు చేసిన అభ్యర్థులు మళ్లీ దరఖాస్తు చేయాల్సిందేననీ, అయితే ఫీజు మాత్రం మినహాయింపునిస్తున్నట్టు టీఎస్‌పీఎస్సీ గతంలోనే స్పష్టం చేసింది. యూనిఫామ్ సర్వీసులైన డీఎస్పీ, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ (ఏఈఎస్), ఆర్టీవో పోస్టులకు కనిష్ట, గరిష్ట వయోపరిమితి 21 నుంచి 35 ఏండ్లు ఉంటాయనీ, మిగిలిన పోస్టులకు 18 నుంచి 46 ఏండ్ల వరకు ఉంటాయని వివరించింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులతోపాటు ప్రభుత్వ ఉద్యోగులకు ఐదేండ్లు, వికలాంగులకు పదేండ్లు, మాజీ సైనికులు, ఎన్సీసీ ఇన్‌స్ట్రక్టర్లకు మూడేండ్లపాటు సడలింపు ఉంటుందని స్పష్టం చేసింది. గ్రూప్-1 మెయిన్స్ రాతపరీక్షలను సెప్టెంబర్/అక్టోబర్‌లో నిర్వహించనున్నట్టు టీఎస్‌పీఎస్సీ ప్రకటించిన సంగతి తెలిసిందే. భూగర్భ జలశాఖలో పోస్టుల ఫలితాలు విడుదల భూగర్భ జల శాఖలో గెజిటెడ్, నాన్ గెజిటెడ్ పోస్టుల భర్తీకి సంబంధించిన ఫలితాలను టీఎస్‌పీఎస్సీ విడుదల చేసింది. ఈ మేరకు టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి నవీన్ నికోలస్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గతేడాది జులై 18,19, 20, 31 తేదీల్లో రాతపరీక్షలను నిర్వహించామని తెలిపారు. జనరల్ ర్యాంకింగ్ జాబితా (జీఆర్ఎస్)ను విడుదల చేశామని పేర్కొన్నారు.

# టార్గెట్ ఏ రూ.10 వేల కోట్లు

-మెదటి తరువాయి

కార్పొరేషన్లలో 4.13 లక్షలు, మున్సిపాలిటీల్లో 10.54 లక్షలు, పంచాయతీల్లో 10.76 లక్షల దరఖాస్తులు వచ్చాయి. అయితే ఈ అంశంపై పలువురు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో పథకానికి బ్రేకులు పడ్డాయి. ఎల్ఆర్ఎస్ కోసం లక్షల సంఖ్యలో ప్రజలు దరఖాస్తు చేసుకున్నారనీ, కోర్టు తుది ఉత్తర్వులొచ్చేవరకు ఎలాంటి నిర్ణయం తీసుకోమనీ, అయితే వాటిని పరిశీలించి అర్హతగల వారిని ఎంపికే చేసేందుకు అనుమతినివ్వాలని అప్పటి ప్రభుత్వంకోరింది. ఈ మేరకు కోర్టు నుంచి అనుమతి తీసున్నందున క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశారు. మొదటి దశలో దరఖాస్తుల పరిశీలన, రెండవ దశలో స్థలాల క్రమబద్ధీకరణ అర్హత గుర్తించి సిఫారసు చేయడం, మూడో దశలో సంబంధిత అధికారి నిబంధనల మేరకు ఫీజు చెల్లించాలని నోటీసులు జారీ చేశారు. అయితే ఈ ప్రక్రియ పూర్తయినప్పటికి మూడున్నరేండ్లుగా ఎలాంటి పురోగతి కన్పించలేదు. తాజాగా అధికారం చేపట్టిన కాంగ్రెస్ ఎల్ఆర్ఎస్ పథకాన్ని తిరిగి పట్టాలెక్కించేందుకు నిర్ణయం తీసుకుంది. దరఖాస్తుదారులు మార్చి 31లోగా లే-అవుట్లను క్రమబద్ధీకరించుకనేందుకు అవకాశం కల్పించింది. దేవాదాయ, వక్ఫ్, ప్రభుత్వ భూములు, కోర్టు ఆదేశాలు ఉన్న భూములను తప్ప ఇతర లే-అవుట్ లను క్రమబద్ధీకరించనున్నట్టు సర్కార్ ఈ సందర్భంగా తెలిపింది.

క్రమబద్దీకరణ చార్జీలు చదరపు గజం ధర రూ. 3,000 కంటె తక్కువ ఉంటే రిజిస్ట్రేషన్ విలువలో 20 శాతం చెల్లించాలి

రూ.3,001 నుంచి రూ.5,000 వరకు 30 శాతం

రూ.5,001 నుంచి రూ.10,000 వరకు 40 శాతం

రూ.10,001 నుంచిరూ.20,000 వరకు 50 శాతం

రూ.20,001 నుంచి 30,000 వరకు 60 శాతం

రూ.30,001 నుంచి రూ.50,000 వరకు ఉంటే 100 శాతం చెల్లించాలి.

ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణలో నాలా కన్వర్షన్ (వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చేందుకు) నిర్ణయించిన ఫీజును అదనంగా చెల్లించాలి. ఆమోదం పొందని లే అవుట్లలో 10 శాతం ఖాళీ స్థలం అందుబాటులో లేక పోతే ప్లాట్ విలువలో 14 శాతం ప్రో రేటా ఓపెన్ స్పేస్ చార్జీలు చెల్లించాలి.

**అర్హుల ఎంపికపై అనుమానాలు?**

గ్రామ పంచాయితీ నుంచి మొదలుకుని కార్పొరేషన్ల వరకు వేలాది అక్రమ లేఅవుట్ వెంచర్లు ఉన్నాయి. ప్రస్తుతం ఉన్న 25.44 లక్షల ధరఖాస్తుల్లో సగం వారివే అని తెలుస్తోంది. నిబంధనలు అతిక్రమించిన వారి ధరఖాస్తులకు సైతం గత సర్కార్ ఎల్ఆర్ఎస్‌కు అనుమతించినట్టు అప్పట్లో విమర్శలు వెల్లువెత్తాయి. రోడ్డు వెడల్పు, కనీసం 9 మీటర్లుండాలి, బలహీన వర్గాలకు చెందిన లే అవుట్లు లేదా 100 మీటర్ల ప్లాట్లకు తక్కువ ఉన్న వాటిలో రహదారి 6 మీటర్ల వరకు ఉండాలి.

అవసరమైన భూమి లేకుంటే రెండు వైపులా సమానంగా వెడల్పు చేయడానికి అవసరమైన భూమి ఉండాలి. ఇలా అనేక నిబంధనలు ఉన్నప్పటికి అప్పటి సర్కార్ ఆదాయం కోసం వాటిని ఓవర్ కం చేసి సరైనవేనని సిఫారసు చేసినట్టు తెలుస్తోంది. అయితే కోర్టులో ఉన్న కేసులను పరిష్కరించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోక పోవడంతో ఆ పథకం మూడున్నరేండ్లుగా పెండింగ్‌లో ఉంది

# ఇప్పుడు మాట్లాడుకోవాల్సింది వాస్తవాలే !

-మెదటి తరువాయి

జైలుకు వెళ్ళవలసింది ఎవరో తెలిసిపోతుంది. ఈ మాటలు సర్వత్రా వినిపిస్తున్న ఈ సందర్భంలో కొంతమంది కాంగ్రెస్ నాయకులు, ప్రజా సంఘాల వాళ్ళు, ఉద్యమకారులు, మేధావులు కూడా టిఆర్ఎస్ నాయకులను ప్రశ్నిస్తూ ఎండగడుతూ బజారుకీడుస్తూ నోటి దురుసుతనాన్ని ఆదిపత్యాన్ని అహంకారాన్ని ఎక్కడికి అక్కడ ప్రశ్నిస్తున్నారు. ఇది నిజంగా జరగాల్సిన పని . ఇక ఆ తర్వాత రకరకాల అవినీతి పనుల్లో వారి పాత్ర, నేరం శిక్ష ఎంత తొందరగా రుజువైతే అంత ఈ వ్యవస్థకు మేలు జరుగుతుందనీ ప్రజలందరి నోట వింటున్న మాట.

**- అసెంబ్లీలో ఆరు బయట మీ ఎగురుడేంది?**

తొమ్మిదిన్నర సంవత్సరాల పాటు ఈ రాష్ట్రాన్ని పాలించి, ప్రజలకు ద్రోహం చేసి ,భిన్న వర్గాలకు హాని తలపెట్టి, ప్రజా ప్రయోజనాన్ని ఆశించకుండా స్వప్రయోజనాలకు పాల్పడి కుటుంబ సభ్యులకు మాత్రమే ఉద్యోగాలు సంపాదించుకున్న మీరు తెలంగాణ రాష్ట్ర సాధకులు ఎలా అవుతారు ? మాట మాటకు తెలంగాణ సాధించిన మేము మా కళ్ళ ముందు ఈ రాష్ట్రాన్ని కాపాడుకుంటాం! కష్టాల పాలు కానివ్వం! అని చెప్పడం అంటే ఈ రాష్ట్రం మీద మీ పెత్తందారితనం ఏంటి ? మీ కుటుంబంలో ఎంతమంది ఆత్మహత్య చేసుకున్నారు? ఎంతమంది పైన కేసులు నమోదైనవి? ఒక్కసారి చెప్పగలరా అని ప్రజలు




ప్రశ్నిస్తుంటే మీ దగ్గర సమాధానం లేదు..... ఇవన్నీ వాస్తవాలు కాదా? దోపిడీ పాలనకు ప్రతిరూపంగా మిగిలిన మీరు ప్రస్తుత తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బెదిరించడం, లొంగదీసుకోవడం, ఆరు మాసాల్లో కుప్పకూలిపోతుందని శాపనార్థాలు పెట్టడం, ఒకవైపు రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రి బాధ్యతలు చేతకాకపోతే మాకు అప్పజెప్పండి అంటూ హరీష్ రావు ప్రగల్ బాలు పలకడం ఎంత విడ్డూరం! ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని ధిక్కరించడం అంటే అది అది అహంకారానికి ప్రతిరూపం, అది ఒంటెద్దు పోకడకు, ఏకచత్రాధిపత్యానికి, నిరంకుశత్వానికి ఆనవాలు. ఉమ్మడి రాష్ట్రంలో కానీ భారతదేశంలో ఎక్కడైనా ఎన్నికైన ప్రభుత్వాన్ని ఆరు మాసాల్లో గద్దే దిం చుతామని హెచ్చరించిన ప్రతిపక్ష పార్టీ ఎక్కడైనా ఉందా? ఇది ఒక వాస్తవం కాదా? నిర్మాణాత్మక పాత్రలో ప్రజల అభిమానాన్ని చురగొని ఓటమిని అంగీకరించి ప్రజా తీర్పును గౌరవించి సుపరిపాలన అందించే క్రమంలో ప్రభుత్వానికి సహకరించడం చేదోడు వాదోడుగా నిలవడం అనేది విజ్ఞత గల ప్రతిపక్ష పార్టీ యొక్క కర్తవ్యం. ఇదే రాజనీతి .కానీ బి ఆర్ ఎస్ పార్టీ గతంలో కొనసాగించిన ధమన నీతిని ప్రతిపక్ష స్థానంలో కూడా కొనసాగిస్తూ ఇచ్చిన హామీలను గాలికి వదిలి తప్పుదారి పట్టించిన గత ప్రభుత్వ ప్రతినిధులుగా నేడు ప్రతిపక్ష స్థానంలో ప్రభుత్వాన్ని బెదిరించడం అంటే తొందరగా శిక్ష వేయమని, నేరాన్ని రుజువు చేయమని, మమ్ములను కటకటాల్లోకి నెట్టు మని కోరుకోవడం కాబోలు! ఆ తరుణం అసన్నమైనది కోట్లాది ప్రజాధనాన్ని కొల్లగొట్టిన మీకు శిక్ష తప్పదు. ప్రజలందరూ ఎదురుచూస్తున్నారు, ఆకాంక్షిస్తున్నారు, ఆ సమయం దగ్గరలోనే ఆసన్నమవుతుంది. ఇప్పటికైనా అహంకారాన్ని వీడి చట్టసభల నిబంధనలు ప్రతిపక్ష బాధ్యతలు ప్రజా ప్రయోజనాలను కాపాడే కర్తవ్యాలకు మాత్రమే పరిమితమై వినయ విధేయతలతో ఉంటేనే భవిష్యత్తు!!! లేకుంటే అంధకారమే!!! అంతే కాదు ఈ అహంకారం ఇలాగే కొనసాగితే ఆ కుటుంబాన్ని ముట్టడించడానికి వెనుకాడరు అని హెచ్చరికలు జారీ అవుతున్న సందర్భంలో నేరాన్ని అంగీకరించి నిర్మాణాత్మక పాత్ర పోషించడానికి సిద్ధపడితే మంచిది.

# అభ్యర్థుల ఎంపికలో ఆచితూచి అడుగులు

-మెదటి తరువాయి

టీడీపీ నుండి ఉమ్మడి అభ్యర్థిని ప్రకటించారు. దాంతో పెదన జనసేన నేతలు కార్యకర్తలు రోడ్డెక్కి రచ్చ చేశారు. టికెట్ జనసేన నేత బండి రామకృష్ణకి ఇవ్వాలంటూ లేదంటే రెండ్రోజుల్లో కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. మిగిలిన రెండు చోట్ల ఇంకా అభ్యర్థులను ప్రకటించలేదు. ఇందులో విజయవాడ వెస్ట్ కీలకంగా మారింది. ఇక్కడ జనసేన నుంచి పోతిన మహేష్ సీట్ అశిస్తుండగా, టీడీపీ నుండి బుద్దా వెంకన్న రేసు ఉన్నారు. ఇక అవినిగడ్డలో కూడా ఇంకా అభ్యర్థిని ప్రకటించలేదు. ఇక్కడ టిక్కెట్ రేసులో మాదివాడ క్రిస్టియన్, విక్కుర్తి శ్రీనివాస్‌ల పేర్లు వినిపిస్తున్నాయి. ఇప్పటికే నియోజకవర్గంలో మాదివాడ క్రిస్టియన్ ప్రచారం కూడా మొదలు పెట్టారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో మొత్తం 17 నియోజకవర్గాలుండగా.. అందులో 12 చోట్ల అభ్యర్థుల్ని ప్రకటించారు. 11 టీడీపీ, ఒకటి జనసేనకు కేటాయించారు. తెనాలి నుంచి నాదెండ్ల మనోహర్ ఉమ్మడి అభ్యర్థిగా బరిలో ఉండగా.. గుంటూరు వెస్ట్, నరసరావుపేట టికెట్లు కూడా జనసేన ఆశిస్తోంది. గుంటూరు వెస్ట్‌లో జనసేన నుంచి శ్రీనివాస్ యాదవ్, నరసరావుపేట నుంచి జిలాని టికెట్ ఆశిస్తున్నారు. ఈ రెండు చోట్ల కూడా టీడీపీ నుంచి గట్టి పోటీ ఉంది. జనసేన ఫోకస్ మొత్తం మొదటి నుంచి ఉభయ గోదావరి జిల్లాలోనే ఉంది. కాపు ఈక్వేషన్స్, పీఆర్పీ ఓటు బ్యాంక్.. తమకు ప్లస్ అవుతుందని భావిస్తోంది జనసేన. అయితే.. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో మొత్తం తొమ్మిది చోట్ల జనసేన టికెట్లు ఆశిస్తోంది. ఇప్పటికే 4 చోట్ల అభ్యర్థులను ప్రకటించారు. మూడు సీట్లలో టీడీపీ, జనసేనకు ఒకటి కేటాయించారు. తుని, పెద్దాపురం, జగ్గంపేటలో టీడీపీ సీనియర్ నేతలకే అవకాశం దక్కగా కాకినాడ రూరల్ మాత్రం జనసేనకు దక్కింది. పెద్దాపురం టికెట్ జనసేనకు వస్తుందనుకుంటే.. టీడీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్పకు టికెట్ ఇచ్చారు. జగ్గంపేటలో జ్యోతుల నెహ్రూకు టికెట్ దక్కింది. పెద్దాపురం, జగ్గంపేట, తుని.. మూడు చోట్ల జనసేన నేతలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఇక మిగిలింది పిఠాపురం, ప్రత్తిపాడు, కాకినాడ అర్బన్. ఈ మూడు స్థానాల్లో జనసేనకు ఓటు బ్యాంక్ భారీగా ఉంది. 2009లో పిఠాపురంలో పిఆర్పి జెండా ఎగరవేసింది. ఇప్పుడిక్కడ ఉదయ్ శ్రీనివాస్ జనసేన నుంచి సీటు ఆశిస్తున్నారు. పెద్దాపురం ఎలాగో కోల్పోయాం, కనీసం ప్రతిపాడు అయినా ఇవ్వాలని జనసేన అడుగుతోంది. ఇక్కడ జనసేనకు 25 శాతం ఓటు బ్యాంక్ ఉంది. ఇక కాకినాడ అర్బన్‌తో పాటు.. కాకినాడ పార్లమెంట్ సీటు కూడా జనసేన ఆశిస్తోంది. రాజమండ్రి రూరల్ టికెట్ టీడీపీ బుచ్చయ్య చౌదరి, జనసేన కందుల దుర్గేష్ మధ్య వార్ నడుస్తుంది. కందుల దుర్గేష్‌కే టికెట్ ఇవ్వాలని జనసైనికులు పట్టుబడుతున్నా.. టీడీపీ నుంచి గట్టి పోటీ ఉండటంతో.. దుర్గేష్‌ను మరో చోటుకు వెళ్లాలంటూ సంకేతాలు రావటంతో జనసేన నేతలు రోడ్డెక్కారు. రాజోలు, కొత్తపేట, అమలాపురంలో కూడా జనసేన సీట్లు ఆశిస్తోంది. ఇక్కడ టీడీపీ కూడా బలంగా ఉండడంతో జనసేన నేతల్లో గుబులు మొదలై ంది.

# 28న ఆత్మకూరులో ధర్నా పాల్గొననున్న మాజీ మంత్రులు,ఎమ్మెల్యేలు

**-బి.ఆర్.ఎస్.పార్టీ శ్రేణులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే చల్లా పిలుపు..**

**-బి.ఆర్.ఎస్.నాయకులపై అక్రమ కేసులు పెట్టి,థర్డ్ డిగ్రీ ఉపయోగించిన పోలీస్ అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్..**

తరంగాలు/పరకాల:అకారణంగా బి.ఆర్.ఎస్.నాయకులపై అక్రమ కేసులు బనాయించి దర్డ్ డిగ్రీ ఉపయోగించిన పోలీస్ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి డిమాండ్ చేశారు.సోమవారం హనుమకొండలో వారి నివాసం నుండి ఒక ప్రకటన విడుదల చేశారు.హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గం ఆత్మకూరు మండలం అగ్రంపాడ్ గ్రామంలో జరుగుతున్న సమ్మక్క సారలమ్మ జాతరలో అమ్మవార్ల దర్శనం కోసం నేను కుటుంబ సమేతంగా వెళ్ళినప్పుడు కార్యకర్తలు జై తెలంగాణ నినాదాలు చేశారని తప్పుడు కేసులు బనాయించి నిన్న అనగా ఆదివారం తెల్లవారుజామున ఆత్మకూరు, దామెర మండలాలకు చెందిన బి.ఆర్.ఎస్.నాయకులను కిడ్నాప్ చేసిన విధంగా తీసుకొని వెళ్ళి విచక్షణారహితంగా థర్డ్ డిగ్రీ ఉపయోగించి చితకబాదిన కేసులో వరంగల్ పోలీస్ కమిషనర్ సమగ్ర దర్యాప్తు కోసం ఆదేశించడం జరిగింది.పూర్తి నివేదిక అందిన వెంటనే బి.ఆర్.ఎస్ నాయకులపై అక్రమ కేసులు బనాయించి,థర్డ్ డిగ్రీ ఉపయోగించి హింసించిన పోలీస్ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ఒక రోజు సమయం ఇవ్వాలని సిపి కోరడం జరిగిందని తెలిపారు.వరంగల్ సిపి పై ఉన్న నమ్మకంతో ఒక రోజు వరకు వేచి చూస్తామని తెలిపారు.ఒకవేళ సంబంధిత పోలీస్ అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోని యెడల బి.ఆర్.ఎస్.రాష్ట్ర పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 28న ఆత్మకూరు మండల కేంద్రంలో ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.ఈ ధర్నా కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు,ప్రస్తుత ఎమ్మెల్యేలు, ఎంపీలు,ఎమ్మెల్సీలు,జెడ్పీ చైర్మన్లు పాల్గొంటారని అదేవిధంగా నియోజకవర్గంలోని బి.ఆర్.ఎస్.పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో వరంగల్ రెడ్ క్రాస్ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వర రావు,సంగెం జడ్పీటిసి గూడ సుదర్శన్ రెడ్డి, దామెర వైస్ ఎంపిపి ఎండి జాకీర్ అలీ,నాయకులు గోల్కొండ శ్రీనివాస్, కన్నెబోయిన రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మం ఎంపీ బరిలో మల్లు నందిని..

తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో:
రాష్ట్ర రాజకీయాల్లో మార్పు తీసుకురావాలనే ముఖ్య ఉద్దేశ్యం తో మల్లు భట్టి విక్రమార్క 1300 వందల కిలోమీటర్ల పాదయాత్ర చేసి కాంగ్రెస్ పార్టీ విజయంలో కీలక పాత్ర పోషించాడు. అదేవిధంగా భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని నాటినుండి భర్త అడుగుజాడల్లో నడుస్తూ నాయకత్వ లక్షణాలను పునికి పుచ్చుకుంది. పాదయాత్రలో సైతం మల్లు నందిని చురుకుగా పాల్గొన్నారు. జిల్లాలో నిరంతరం సేవ కార్యక్రమాలతో ఇటు కాంగ్రెస్ కార్యకర్తలకు, ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నారు. మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఏ తీసుకున్న మల్లు కుటుంబం దానికి కట్టుబడి ఉన్నారు. అధిష్టానం దృష్టిలో మల్లు కుటుంబానికి మంచి పేరు ఉంది. అయితే రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి ఖమ్మం అభ్యర్థిగా మల్లు నందిని బరిలో నిలుస్తున్నారనే వార్త జిల్లాలో హాట్ టాపిక్ గా మారింది. దీంతో కాంగ్రెస్ పార్టీ విజయంలో కీలక పాత్ర పోషించిన బట్టి విక్రమార్క సతీమణి నందిని పేరు తెరపైకి



రావడంతో జిల్లాలో కాంగ్రెస్ కార్యకర్తలు,అభిమానులు నందిని వైపే మొగ్గు చూపుతున్నారు. కాంగ్రెస్ పార్టీ విధేయులకే పట్టం కడతామని ఆ దిశగా సంకేతాలు ఇవ్వడంతో అధిష్టానం సైతం దాదాపుగా ఖమ్మం ఎం పి టికెట్ మల్లు నందిని కి ఇవ్వడానికే మొగ్గు చూపుతున్నారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

రానున్న పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఎంపిక లో తీవ్ర కసరత్తు చేస్తుంది. పార్టీకి విధేయులుగా ఉన్న వారికి ప్రాధాన్యం ఇచ్చేందుకు కాంగ్రెస్ అధిష్టానం చర్యలు తీసుకుంటుంది.అందుకు ముందుగా రాజ్యసభ అభ్యర్థుల ఎంపికను కూడా కాంగ్రెస్ పార్టీ చాలా దూరదృష్టి తో వివిధ రాష్ట్రాల్లో ఖాళీలను ముందుగానే గుర్తించి అందుకు అనుగుణంగా సీనియర్లు,





జూనియర్లు బేరీజు వేస్తూ పార్టీకి విధేయులుగా పని చేసిన వారినే ఎంపిక చేసింది. అలాగే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కూడా ఈ ఎంపిక జరిగింది అని కొందరు రాజకీయ విశ్లేషకులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. కొత్తగా అధికారంలోకి వచ్చిన కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో ఎక్కువ స్థానాల్లో విజయం సాధించాలని ప్రణాళికలు సిద్ధం చేసుకుంటూనే, పార్టీకి విధేయులుగా ఉన్న వారికి ప్రాధాన్యం ఇవ్వాలని పార్టీ అధిష్టానం నిర్ణయానికి వచ్చినట్లు కనిపిస్తోంది.మరి ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది అక్కడ ఎన్నికలకు ముందు అనేక చేరికలు జరిగినవి ఎన్నికల్లో కష్టాల్లో ఉన్న పార్టీ కోసం గత పదేళ్లు కష్టపడిన వారిని ఒప్పించి వారిని ఆపి కొత్తగా వచ్చిన అనేకమందికి టికెట్ల



కేటాయించింది పార్టీ అలా వారికి సముచిత స్థానం కేటాయించింది. అలాగే వారికి ఏర్పడిన ప్రభుత్వంలో సైతం మంచి అవకాశాలు కల్పించింది. అవి అన్ని దృష్టిలో పెట్టుకొని అధిష్టానం ఒక నిర్ణయానికి వచ్చినట్లు పార్టీ సీనియర్లకు, కష్ట కాలంలో పార్టీకి విధేయులుగా ఉన్న వారికి పార్లమెంట్ సీట్లు కేటాయిస్తారు అని పార్టీ పెద్దలు అంటున్నారు.

చాలా నియోజకవర్గాల్లో అభ్యర్థుల ఎంపికలో పోటాపోటీ ఉన్నది ఖమ్మం, మహబూబ్ బాద్, మల్కాజ్ గిరి, వరంగల్, భువనగిరి, నల్లగొండ మొదలగు సీట్లలో అధిస్థానం మీద తీవ్ర ఒత్తిడి ఉన్నది.మరి ముఖ్యంగా ఖమ్మం సీట్ విషయంలో కూడా తీవ్ర పోటీ నెలకొన్నది మొదటగా డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని, రేణుకా చౌదరి, పొంగులేటి ప్రసాద్ రెడ్డి, వంకాయలపాటి రాజేందర్ ప్రసాద్ లు పోటీలో ఉండగా ఇటీవలే రేణుకా చౌదరి కి రాజ్యసభ కు ఎంపిక చేయడం తో మిగిలిన ముగ్గురు పోటీలో ఉన్నట్లైంది... అయితే అధిష్టానం గత కొన్ని రోజులుగా తీవ్రంగా ఆలోచించిన పిమ్మట ఒక నిర్ణయానికి వచ్చినట్లు ఢిల్లీ విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎన్నికల ముందు పార్టీ లోకి వచ్చినా ఆయనకు పార్టీ మంచి గుర్తింపు ఇచ్చి సముచిత స్థానం ఇచ్చాము అనే భావనతో ఉన్నట్లు తెలుస్తుంది అందుకే మల్లు అనంతరాములు నుండి భట్టి విక్రమార్క వరకు వారి కుటుంబం కాంగ్రెస్ కు విధేయులుగా ఉన్నారు. ఆయనకు పార్టీ ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తారు అని పేరు ఉన్నది. 1300 కి. మీ పాదయాత్ర చేసి తెలంగాణ లో పార్టీ అధికారంలోకి రావడానికి కష్టపడ్డారు. గత పదేళ్లు ప్రతిపక్షంలో జిల్లా కాంగ్రెస్ ను ఒంటి చేత్తో కాపాడుకున్నాడు ఇవన్నీ గమనించిన అధిష్టానం ఆయన కష్టానికి ప్రతిఫలంగా, నందిని జిల్లాలో 20 ఏళ్లుగా చేస్తున్న సేవను దృష్టిలో పెట్టుకొని, జిల్లా సీనియర్ నేతల ఒత్తిడి మేరకు ఆయన సతీమణి నందినికి ఖమ్మం ఎంపీ టికెట్ దాదాపు ఖాయం అనే వార్తలు ఢిల్లీ లో, గాంధీ భవన్ లో గుసగుసలు వినిపిస్తున్నాయి.



# తరంగాలు ఎఫెక్ట్

- తరంగాలు దినపత్రిక కథనానికి స్పందించిన ఎంపీఓ వెంకటేశ్వరరావు.
- విధుల పట్ల అలసత్వం ప్రదర్శిస్తే ఎవరిని ఉపేక్షించేది లేదు.
- గ్రామంలోని సమస్యలని నేరుగా తన దృష్టికి తీసుకురండి...
- ఎంపీ ఓ వెంకటేశ్వరరావుకి కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు.




తరంగాలు/పినపాక:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,పినపాక మండలం, సీతారాంపురం పంచాయతీ కార్యదర్శిని విధుల నిర్లక్ష్యంపై తరంగాలు దినపత్రిక లో



ప్రత్యేక కథనం ప్రచురించిన విషయం అందరికీ తెలిసిందే.దీనిపై వెంటనే స్పందించిన ఎంపీ ఓ వెంకటేశ్వరరావు గ్రామంలోని సమస్యలు పరిష్కరించే దిశగా సోమవారం సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో ఉన్న మంచినీటి ట్యాంకును తక్షణమే శుభ్రపరిచి ప్రజలకు త్రాగునీటిని అందించాలని, అపరిశుభ్ర ప్రాంతాలలో బ్లీచింగ్ చల్లించడం తదితర అంశాలపై వెంటనే పంచాయతీ సిబ్బందికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. గ్రామంలో నెలకొన్న వీధి దీపాల సమస్యను ఎంపీవో వెంకటేశ్వరరావు దృష్టికి గ్రామస్తులు తీసుకువెళ్లగా తక్షణమే స్పందించి పంచాయతీ కార్యదర్శిని ని తక్షణమే వీధి దీపాలను ఏర్పాటు చేయవలసిందిగా ఆదేశాలు ఇచ్చారు. పంచాయతీ వ్యాప్తంగా ఉన్న గ్రామాలలో నెలకొన్న సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకురావాలని సమస్యల పరిష్కారానికై తనవంతు కృషి చేస్తానని గ్రామస్తులకు హామీ ఇవ్వడం జరిగింది.తరంగాలు దినపత్రికలో కథనం వచ్చిన వెంటనే స్పందించిన ఎంపీ ఓ వెంకటేశ్వరరావుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలపడ%శీ% జరిగింది.





తరంగాలు
www.tharangalu.com
26 Feb 2024 - Page 3

## సీతారాంపురం పంచాయతీ
### " అధికారిణి " రూటే సపరేటు

-ప్రశ్నిస్తే కేసులు - భయపడుతున్న గ్రామపంచాయతీ ప్రజలు.
-రెండు సంవత్సరాలుగా శుభ్రానికి నోచుకోని వాటర్ ట్యాంకులు
-వాటర్ ట్యాంకులో బ్లీచింగ్ వేసిన పాపాన పోలే
-ప్రజల ప్రాణాలు అంటే లెక్క లేదా
-కని చూపుమేరలో కనిపించని పారిశుద్ధ్య నిర్వహణ ఆ పంచాయతీ సొంతం.

# ఎల్లమ్మ చిత్రపటానికి పెరుమాండ్ల నివాళి

-దశదిన కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ ఎంపీ ఆస్పిరెంట్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ...



తరంగాలు/హన్మకొండ జిల్లా ప్రతినిధి:హసన్పర్తి మండలం ముచ్చర్ల నాగారం గ్రామ గౌడ సంఘ పెద్దమనిషి బూర్గ వెంకటేశ్వర్లు గౌడ్,వారి బ్రదర్స్ సత్యనారాయణ రాజ గౌడ తల్లి కీర్తిశేషులు బూర్గ ఎల్లమ్మ 11వ రోజు దశదినకర్మ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వరంగల్ ఎంపీ ఆస్పరెంట్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ పాల్గొని ఎల్లమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలను ధరింపజేసి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు . ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతు ఎమ్మెల్యేనాగరాజు అన్ని విధాలా తోడుంటారని, నియోజకవర్గంలో ఎవరికి కష్టం వచ్చిన కూడ నేనున్నా అనే నాయకుడు ఎమ్మెల్యే నాగరాజు అని అన్నారు .ఈ కార్యక్రమంలో వారి బంధువు ,జిల్లా కాంగ్రెస్ నాయకులు వల్లాల జగన్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి,నాగారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంతోష్, వరంగల్ జిల్లా గోపా అధ్యక్షులు చిర్ర రాజు గౌడ్ ,బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు వడ్ల కొండ వేణుగోపాల్ గౌడ్, రాష్ట్ర గౌడ సంఘ నాయకులు జనగాం శ్రీనివాస్ గౌడ్ ,పట్టణ సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాడం కృష్ణమూర్తి, ఆరూరి సాంబయ్య ,పొన్నం మహేష్, తదితరులు పాల్గొన్నారు.


# మృతుల కుటుంబాలకు పెరమండ్ల రామకృష్ణ పరామర్శ





తరంగాలు/భూపాలపల్లి ప్రతినిధి:భూపాలపల్లి జిల్లా కేంద్రం లో డాక్టర్ పెరుమండ్ల రామకృష్ణ మిత్రుడు శ్రీను తండ్రి అదే విధంగా విలేకరి సమ్మయ్య మామ బండారు మల్లయ్య మృతి చెందారు. విషయం తెలుసుకున్న వరంగల్ ఎంపి ఆస్పిరెంట్ డాక్టర్ పెరుమండ్ల రామకృష్ణ వారి చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణ మాటాడుతూ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అందరికి తోడుంటారని,ప్రతి కష్టంలో పాలుపంచుకొని అండగా ఉంటారన్నారు. భూపాలపల్లి తో మంచి బంధం ఉందని మా బంధువులు మేనత్త ,మామయ్య మైనింగ్ లో ఉంద్యోగం చేసేవరని, సింగరేణి సమస్యలు చాలా ఉన్నాయని అన్నారు .ఎమ్మెల్యే చాలా మంచి నాయకుడని సమస్యలు పరిస్కారం చేస్తారన్నారు. వారి వెంట భూపాలపల్లి కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అంబాలా శ్రీనివాస్, నాయకులు జగన్ గౌడ్, సాంబయ్య , మహేష్, నవీన్ , ఉపేందర్ , రఘు తదితరులు పాల్గొన్నారు

## పరకాల పట్టణంలో ఎస్ఎఫ్ఐ.టాలెంట్ టెస్ట్ విజవంతం



తరంగాలు/ పరకాల:సోమవారం రోజున పరకాల పట్టణంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో టెన్త్ టాలెంట్ టెస్ట్ శారద స్కూల్, .గర్ల్స్ హై స్కూల్, చైతన్య స్కూల్ లో టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు మడికొండ ప్రశాంత్ పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్ .మాట్లాడుతూ ఈ టెన్త్ టాలెంట్ టెస్ట్ విద్యార్థుల్లో బోర్డ్ ఎగ్జాం పట్ల ఉన్న భయాన్ని పోగొట్టడానికి అలాగే వారి సృజనాత్మకతను వెలికితీయడానికి ఉపయోగపడుతుందని కావున విద్యార్థులందరూ నిరంతరం చదువుతూ పోరాడు చదువుకై పోరాడు నినాదంతో ముందుకు సాగుతున్న ఎస్ఎఫ్ఐ నిర్వహిస్తున్న టెన్త్ టాలెంటేషన్ విజయవంతంగా సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు స్టాలిన్, శివ రంజిత్, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ రేస్ లో మునగాల మాజీ సర్పంచి పరికపల్లి శ్రీను"

- పొంగులేటి అనుచరుడిగా మండలంలో మంచి గుర్తింపు .
- 2015 నుండి పొంగులేటితో ప్రయాణం..
- సేవా కార్యక్రమాల్లో తనది పరికాపల్లి కి మంచి గుర్తింపు...
- జిల్లాలో ఉత్తమ సర్పంచ్ అవార్డు అందుకున్న పరికపల్లి శ్రీనివాస్..



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో: వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి రేసులో పొంగులేటి ముఖ్య అనుచరుడు పరికపల్లి శ్రీనివాస్ ఆశిస్తున్నట్లు సమాచారం..బీసీ వర్గానికి చెందిన పరికపల్లి శ్రీనివాస్ 2015 నుంచి పొంగులేటితో ప్రయాణం మొదలు పెట్టాడు. శీనన్న ఆశీస్సులతో 2019లో పెద్దమునగాల గ్రామ సర్పంచ్ గా పోటీచేసి 559 భారీ మెజారిటీతో గెలుపొందారు. అతని మంచితనాన్ని మెచ్చుకొని అతను చేసేటువంటి సేవలను గుర్తించి 2020లో దిశ కమిటీ సభ్యుడిగా ఎంపికయ్యారు, 2021లో బీఆర్ఎస్ పార్టీ కొనిజర్ల మండల ప్రధాన కార్యదర్శిగా కొనసాగారు. గ్రామ పంచాయతీలో ఆయన చేసినటువంటి అభివృద్ధి పనులు, సేవలను గుర్తించిన అప్పటి ఖమ్మం జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్ చేతుల మీదుగా ఉత్తమ గ్రామ పంచాయతీ సర్పంచ్ అవార్డు గ్రహీతగా మెమొంటోని అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి సత్కరించారు. శీనన్నకి నమ్మిన బంటుగా పొంగులేటికి వీరాభిమానిగా మండలంలో మంచి పేరు గుర్తింపు ఉన్న నాయకుడు పరికపల్లి శ్రీనివాస్ ఎప్పుడు అందరికి అందుబాటులో ఉండే నాయకుడు, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలిగిన ఆరోగ్య పరంగా కానీ, ఆర్థిక పరంగా కానీ నేనున్నానంటూ భరోసానిచ్చి ఆర్థిక సాయం చేయడంలో ముందుంటాడు. అతను చేసే మంచి పనులను పార్టీ గుర్తించి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అనుచరుడిగా పేరున్న పరికపల్లి శ్రీనివాసరావుకి వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇస్తే బాగుంటుందన్నారు. 2023 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ గెలుపు కొరకు కృషి చేసి కీలక పాత్ర పోషించారు.

# బిజెపి విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలి

-బిజెపి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు రాదారపు శివ కుమార్

తరంగాలు /సంగెం భారతీయ జనతా పార్టీ విజయ సంకల్ప యాత్ర ప్రిపరేషన్ మీటింగ్ సోమవారం వరంగల్ జిల్లా, కార్యాలయం ధర్మారంలో, 15,16,17 డివిజన్ల బిజెపి అధ్యక్షులు బిల్లా రమేష్, గోదాసి అశ్విన్ కుమార్, ఈదిగాని నవీన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్య్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు రాదారపు శివకుమార్ విచ్చేసి మాట్లాడుతూ 29 తేదీ గురువారం సాయంత్రం 5 గంటలకు చలి వాగు నుండి పరకాల బస్టాండ్ కూడలి వద్ద 5000 వెయ్యిల మందితో నిర్వహించే స్ట్రీట్ కార్నర్ బిజెపి విజయ సంకల్పయాత్రను పరకాల నియోజకవర్గం లో విజయవంతం చేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు తదనంతరం మాట్లాడుతూ ఈ విజయ సంకల్ప యాత్రలో 500 ఐదు వందల మోటార్ సైకిల్ తో నిర్వహించే ర్యాలీలో ప్రతి కార్యకర్త విధిగా జండా పెట్టుకొని విజయవంతం చేయాలని కోరారు. తెలంగాణలోని ప్రజలు, మేధావులు, పార్టీలకతీతంగా మోడీ వైపు చూస్తున్నారని అన్నారు. ప్రతి కార్యకర్త ఎంపీ ఎన్నికల వరకు సమయం ఇచ్చి కేంద్ర ప్రభుత్వ పథకాలను గడపగడపకు తీసుకెళ్లి 17 ఎంపిలే లక్ష్యంగా భారతదేశ సరిహద్దు సైనికుల వలె పనిచేయాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో జిల్లా కార్యాలయ కార్యదర్శి కంది క్రాంతి కుమార్, బిజెపి సీనియర్ నాయకులు ఆరె కుమార్, కైరిక రవి కుమార్, సుంకరి రాజు, శక్తి కేంద్ర ఇన్చార్జులు బైకాని వెంకటేష్, పోలేబోయిన నవీన్,ల్యాధాల్ల ప్రభాకర్, రాదారపు మల్లికార్జున్, లేంకలపెల్లి స్వామి, జేల్లా నాగరాజు, నవీన్ల రాములు, కందుల రవి వర్మ , పకిడే నర్సింగ రావు బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గౌడులకే ఇవ్వాలి

**-చిర్ర సారంగపాణి గౌడ్జిల్లా ఉపాధ్యక్షులు గౌడ సంక్షేమ సంఘం**



తరంగాలు/ పరకాల:పరకాల నియోజకవర్గంలో గౌడ కులస్తులు 38వేల మంది ఓటర్లు ఉన్నారు. వారంతా కూడా మొన్న జరిగినటువంటి అసెంబ్లీ ఎన్నికల్లో ఎక్కువ శాతం గౌడ కులస్తులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేసినారు. దానికి బహుమతిగా పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గౌడ కులస్తులకే ఇవ్వాలని కోరుకుంటున్నాం. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలో గౌడ సొసైటీని ఏర్పాటు చేసి గౌడులకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. మరి గౌడుల సహకారంతో బీసీల సహకారంతో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల సహకారంతో అధికారంలోకి వచ్చినటువంటి కాంగ్రెస్ పార్టీ ఆది నాయకత్వం పరకాల నియోజకవర్గంలో అత్యధికంగా ఉన్నటువంటి గౌడులకు ప్రాధాన్యత ఇవ్వాలంటే పరకాల నియోజకవర్గం లో ఉన్నటువంటి పెద్ద మార్కెట్ అయినటువంటి పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి గౌడలకు ఇస్తే తగిన ప్రాధాన్యత ఉంటుంది. గౌడులంతా కూడా కాంగ్రెస్ పార్టీ వెన్నంటూ ఉంటారు. ఎప్పుడు ఎలక్షన్లు వచ్చినా కూడా గౌడులంతా కాంగ్రెస్ పార్టీ వైపు ఉండి ఇతర కులాలను ఏకం చేసుకుని కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తారని కోరుకుంటూ గౌడులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరుకుంటూ గౌడులకు తగిన ప్రాధాన్యత కాంగ్రెస్ పార్టీ ఇస్తారనీ సారంగపాణి గౌడ్ కాంగ్రెస్ పార్టీని కోరినారు.

## వాటర్ ప్లాంట్ల ఏర్పాటుకు సహకరించండి

**-బాలవికాస డైరెక్టర్ షౌ రెడ్డి ని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి**



తరంగాలు/తొర్రూరు:పాలకుర్తి నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల్లో వాటర్ ప్లాంట్ నిర్మాణానికి సహకరించాలని బాలవికాస డైరెక్టర్ షౌ రెడ్డి ని పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన బాలవికాస డైరెక్టర్ షౌ రెడ్డి నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల్లో వాటర్ ప్లాట్ల ఏర్పాటు కు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## ఎవరిదీ 'కుసుమ ' బాణం




తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం జిల్లా రాజకీయాల్లో కీలక చర్చకు దారి తీస్తున్న అంశమిది. ఖమ్మం ఎంపీ టికెట్ ఆశావహుల రేసులో అకస్మాత్తుగా ఓ నాయకుడు తెరపైకి రావడమే అసలు విశేషం. ఎంపీ టికెట్ల రేసులో ముందున్న కాంగ్రెస్ నేతలు ఎవరి ప్రయత్నాల్లో వారుండగా, తాను కూడా ఉన్నానంటూ ఓ నాయకుడు ప్రెస్ మీట్ పెట్టి మరీ వెల్లడించడం కాంగ్రెస్ పార్టీలో తీవ్ర చర్చకు దారి తీసింది. ఇంతకీ ఎవరా నాయకుడంటే.. పేరు జెట్టి కుసుమ కుమార్. టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు. ఎంపీ టికెట్ ఆశావహుల జాబితాలో రెండ్రోజుల క్రితం వరకు ప్రసార మాధ్యమాల్లో ఎటువంటి ఊసులో లేని జెట్టి కుసుమ కుమార్ అకస్మాత్తుగా తెరపైకి ఎందుకు వచ్చారు? రాజధానిలో ఉండే జెట్టి అర్జంటుగా ఖమ్మం వచ్చి ప్రెస్ మీట్ పెట్టి మరీ తాను ఎంపీ టికెట్ రేసులో ఉన్నట్లు ప్రకటించడంలో అసలు ఆంతర్యమేంటి? కాంగ్రెస్ పార్టీ నేతగా టికెట్ అడిగే హక్కు కుసుమ కుమార్ కు ఉందనే అంశంలో ఎటువంటి వివాదం లేదు. కానీ కుసుమ కుమార్ ఖమ్మం డీసీసీ ఆఫీసుకు వచ్చి ప్రెస్ మీట్ లో వెల్లడించిన అంశాలు అత్యంత ఆసక్తికరంగా ఆ పార్టీ శ్రేణులే అభివర్ణిస్తున్నాయి. ఎంపీ టికెట్ తాజా రాజకీయంలో జెట్టి కుసుమ కుమార్ ఎవరు వదిలిన బాణం..? అనే ప్రశ్న ప్రామాణికంగా లోతైన చర్చ జరుగుతోంది.ఖమ్మం ఎంపీ టికెట్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోదరుడు ప్రసాదరెడ్డికి దాదాపుగా ఖాయమైనట్లు జరుగుతున్న ప్రచారం నేపథ్యంలో కుసుమ కుమార్ ఎంటర్ కావడం కాంగ్రెస్ శ్రేణుల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కుసుమ కుమార్ తన ప్రెస్ మీట్లో వెల్లడించిన కీలక వ్యాఖ్యలను పరిశీలిస్తే.. కమ్మ సామాజిక వర్గానికి చెందిన తనకు ఎంపీ టికెట్ ఇవ్వాలని జెట్టి కోరడం గమనార్హం. ఎన్ఎస్ యూఐ నాయకుడిగానేగాక, అనేక ఎన్నికల్లో ఖమ్మం జిల్లా ఇంచార్జిగా పనిచేశానని జెట్టి గుర్తు చేశారు. ఇలా అనేక అంశాలను జెట్టి ప్రస్తావిస్తూ, సీనియారిటీ ప్రకారం చూసినా తనకు టికెట్ కేటాయించే అవకాశం ఉండడంతో తాను దరఖాస్తు కూడా చేసినట్లు వివరించారు.

# గ్రీవెన్స్ డే లో అందిన అర్జీలను వెంటనే పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్**



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం : గ్రీవెన్స్ డేలో అందిన అర్జీలను సత్వరమే పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన గ్రీవెన్స్ డేలో జిల్లా కలెక్టర్ అర్జీదారుల నుండి దరఖాస్తులను స్వీకరించి సత్వర చర్య నిమిత్తం సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సత్వర పరిష్కారం కలిగిన దరఖాస్తులు కల్లూరు మండలం ఖాన్‌ఖాన్‌పేటకు చెందిన తుమ్మల గంగాధరరావు తనకు గల వ్యవసాయ భూములు ఎ.3.13 కుంటలు, నిషేదిత భూములుగా ఉన్న వాటిని తొలగింపుకు సమర్పించిన దరఖాస్తును, తుమ్మల ఝాన్సీకుమారికి సంబంధించిన 38 కుంటల వ్యవసాయ భూమిని నిషేదిత జాబితా నుండి తొలగించాల్సిందిగా సమర్పించిన దరఖాస్తును, కొణిజర్ల మండలం గుంగ్రాతిమడుగు గ్రామంకు చెందిన పి.గోవిందరావు తనకు గల 18 కుంటల వ్యవసాయ భూమి మిస్సింగ్ జాబితాలో గలదని సమర్పించిన దరఖాస్తులను కలెక్టర్ పరిశీలించి వెంటనే పరిష్కారం చూపారు. ఖమ్మం నగరం 59వ డివిజన్‌కు దానవాయిగూడెంకు చెందిన వెన్ను సుమతి తాము దానవాయిగూడెం కాలనీ ఇం.నెం.12-3-158/1760/40 నందు నివాసం ఉంటున్నామని తమకు జి.ఓ 58 క్రింద క్రమబద్ధీకరించి, ఇంటి పట్టా మంజూరు చేయబడలేదని, దాని కారణంగా విద్యుత్ మీటరు కూడా ఇవ్వడంలేదని ఇంటిపట్టా, విద్యుత్ మీటరు ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం ఖమ్మం అర్బన్ మండల తహశీల్దారును ఆదేశించారు. తల్లాడ మండలం కేశవాపురం గ్రామస్తులు తమ గ్రామంలో ఎస్సీ మాదిగ కులముకు చెందిన మాగంటి కమల భర్త ఆదాము కడు బీదవారని వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించ గలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం తహశీల్దారు తల్లాడను ఆదేశించారు. చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంకు చెందిన మండెపూడి బాబు, మండెపూడి సుధాకర్, అన్నదమ్ములు తమకు పాతర్లపాడు రెవెన్యూ సర్వేనెం.183/అ1లో య.3%--%20 కుంటల భూమి తమ తండ్రిగారి నుండి వారసత్వంగా వచ్చినదని, అట్టి భూమి ధరణిలో 0.50 గుంటల భూమి మాత్రమే నమోదు కావడం జరిగినదని, అట్టి భూమిని సర్వేచేసి, తమ భూమికి పట్టాదారు పాస్ బుక్ ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం తల్లాడ తహశీల్దారును ఆదేశించారు కూసుమంచి మండలం గట్టుసింగారం గ్రామంకు చెందిన పెద్ది కేశవరావు తనకు గట్టుసింగారం రెవెన్యూ నందు సర్వేనెం.332/4 లో ఎ 1.500 కుంటల భూమి రికార్డులో ప్రోహిబ్కెటెడ్ ల్యాండ్‌గా నమోదు కావడం జరిగినదని, అట్టి నిషేధిత జాబితా నుండి తొలగించగలరని సమర్పించిన దరఖాస్తును దరఖాస్తును తగు చర్య నిమిత్తం తల్లాడ తహశీల్దారును ఆదేశించారు. కొణిజర్ల మండలం రాజ్యాతండాకు చెందిన తెజావత్ శోభన్ బాబు, తేజావత్ నాగరాజు తన తండ్రి గారి వద్ద నుండి ఖమ్మం అర్బన్ మండలం మల్లెమడుగు రెవెన్యూలో సర్వేనెం.160అ/2లో ఎ.1%--%26 గుంటలు భూమి వచ్చినదని అట్టి భూమిని తమ పేరున వారసత్వ రిజిస్ట్రేన్ చేయాల్సిందిగా కోరగా ఇబ్బందులకు గురి చేయడం జరిగినదని ఇట్టి భూమిని తమపేరున రిజిస్ట్రేషన్ చేయించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం ఖమ్మ అర్బన్ తహశీల్దారును ఆదేశించారు. పెనుబల్లి మండలం లంకపల్లి గ్రామంకు చెందిన యడవల్లి నరేష్‌కుమార్ తనకు తన తండ్రి నుండి వారసత్వంగా మండలపాడు రెవెన్యూ నందు సర్వేనెం.244 నందు ఎ1%--%10 కుంటలు భూమి వచ్చినదని అందులో 0.34 కుంటలు విక్రయించగా మిగిలిన 0.16 కుంటలు ఉండగా 0.14 కుంటలు మాత్రమే ఇచ్చియున్నారని సర్వే చేయించి తనకు న్యాయం చేయగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం పెనుబల్లి తహశీల్దారను ఆదేశించారు.'గ్రీవెన్స్ డే లో అసిస్టెంట్ శిక్షణ కలెక్టర్ మయాంక్ సిగ్, అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సన్యాసయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం పోలీస్ కమిషనర్ కార్యాలయం లో గ్రివేన్స్



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం : ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న గ్రీవెన్స్ పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆద్వర్యంలో సోమవారం నిర్వహించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 22 బాధితుల ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించిన పోలీస్ కమిషనర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులో వృద్ధాప్యంలో వారసులు పట్టించుకోకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని పలు ఫిర్యాదు వచ్చాయి. అదేవిధంగా భూ వివాదాలు , కుటుంబ , వ్యక్తిగత సమస్యలతో పాటు ఆర్థిక లావాదేవీలు , భార్యభర్తల సమస్యలపై వచ్చిన బాధితుల ఫిర్యాదులను పరిశీలించారు. ఫిర్యాదలపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకొవాలని సంబంధిత పోలీస్ స్టేషన్ల ఎస్ హెచ్ ఓ అధికారులకు ఆదేశించారు.

## మెపాకు కొత్తగట్టు శ్రీరామరక్ష

**-మెపాకు భరోసా కల్పిస్తున్న డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్..**
**-మెపా అంటే విద్య, ఉద్యోగం,**



తరంగాలు/ నడికూడ: మెపాకు ఎల్లవేళలా అహర్నిశలు కృషి చేస్తూ, ముదిరాజ్ లకు అండగా ఉంటూ నేనున్నానని భరోసా కల్పిస్తూ,మెపాకు డాక్టర్. కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్ శ్రీరామరక్షాని మెపా సభ్యులు తాళ్ళ రవి ముదిరాజ్,మెపా భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కౌటం రమేష్ ముదిరాజ్ అన్నారు. వారు మాట్లాడుతూ మెపా అంటే విద్య, ఉద్యోగం, సాధికారతే లక్ష్యంగా కృషి చేస్తున్నారని, మెపా అంటే ఏంటో తెలియజేస్తున్నారు. డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్ అని వీరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని మెపాకు అండదండగా ఉంటూ, ఎంతోమంది నిరుద్యోగులకు మెపా ఆధ్వర్యంలో జాబ్ మేళాలు నిర్వహించిన ఘనత కొత్తగట్టుకే దక్కుతుందని, ముదిరాజ్ లను బిసి(ఏ)కి మార్చడానికి ప్రత్యేక కృషి చేస్తున్నారని మెపాను ముందుకు తీసుకెళుతున్న డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్ ను పలువురు అభినందిస్తున్నారని ముదిరాజ్ కోసమే తన ప్రయాణం అని మెపా ఒక కుటుంబంలా చూస్తూ,అందరిని ఒక తాటిపై తీసుకు వస్తారని అన్నారు.

## 3 నెలల వేతనాలు చెల్లించాలి

**- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి కి వినతి పత్రం అందజేసిన**
**-సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్**



తరంగాలు/సంగారెడ్డి జిల్లా ప్రతినిధి: నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులకు 3 నెలల వేతనాలు (డిసెంబర్ ,జనవరి, ఫిబ్రవరి) వెంటనే చెల్లించాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి కి ప్రజా వాణి లో నేషనల్ హెల్త్ మిషన్ ఆయుష్ ఉద్యోగుల రాష్ట్ర నాయకులు,సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క ఉద్యోగి క్యాడర్ ఫిక్సేషన్స్ చేసి వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. నేషనల్ హెల్త్ మిషన్ ఆయుష్ పనిచేస్తున్న ఉద్యోగులకు వేతనాలను మూడు రోజుల్లోగా చెల్లించకుంటే రేపు రాబోయే మార్చ్ 3వ తారీకు మార్చి పల్స్ పోలియో విధులు బహిష్కరిస్తామని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో అజ్మత్, లక్ష్మణ్ సుబ్రహ్మణ్యం శిరీష తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల సభకు భారీ ఎత్తున కార్యకర్తలు తరలి రావాలి

**- కొమ్ముల సందీప్ కుమార్**



తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను అమలు చేయడానికి రేపు 27న చేవెళ్లలోని గల ఫరా ఇంజినీరింగ్ కాలేజీ గ్రౌండ్‌లో నిర్వహించనున్న సీఎం బహిరంగ సభను విజయవంతం చేయాలని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే మంత్రి కొండా సురేఖ ఆదేశాలను సారం ప్రకారం చేవెళ్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరుగ్యారెంటి లు అమలులో భాగంగా ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో చేవెళ్ళ బహిరంగ సభలో మంత్రుల సమక్షంలో అమలు చెయ్యబోయే సందర్భంగా వరంగల్ కాశిబుగ్గ పోచమ్మ మైదాన్ ప్రాంతంలోని 21వ డివిజన్ అధ్యక్షుడు కొమ్ముల సందీప్ కుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వం రెండు పథకాలను(200యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్) చేవెళ్లలో సభలో సిఎం మరియు,మంత్రులు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, నీటి పారుదల శాఖ మంత్రి ఎన్,ఉత్తంకుమార్ రెడ్డి ప్రారంభించనున్నారు ప్రభుత్వం నిర్వహించే సభకు భారీగా జన సమీకరణ చేయాలని,సందీప్ కుమార్ డివిజన్ కార్యకర్తలకు, పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొరంటాల రాజు మారేడు నర్సయ్య కుసుమ ఉమేష్ బొట్ల సదానందం ఎండి అఫ్జల్ ఎండి ఖలీల్ ఎండి బాబా గోల్కొండ వెంకటేశ్వర్లు కోమాకుల కుమార్ సుందరిగిరి శ్రీనివాస్ ఈదునూరి అజయ్,రెడ్డి మల్ల స్వామి, షేక్ ఫరీదా ఎండి అమీర్ పాషా డివిజన్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

ఎడిటర్ : రత్నం నారాయణ
జాతీయ దిన పత్రిక
తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

# మీటర్ రీడింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

**-యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు దోమకొండ సునీల్ కుమార్**



వరంగల్.బ్యూరో(తరంగాలు)బీ-తెలంగాణ ఎన్పిడిసిఎల్ సీఎండీని తెలంగాణ రాష్ట్ర విధ్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో తమ సమస్యలను పరిష్కరించాలని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.అనంతరం ఎన్పిడిసిఎల్ కంపెనిలో ఉన్న సమస్యలు పరిష్కారం చేయాలని యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు దోమకొండ సునీల్ కుమార్ కోరారు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా గత ఇరవై రెండు సంవత్సరాలగా పీస్ రేటు పద్దతిలో పనిచేస్తున్న ఇప్పటివరకు ఎటువంటి న్యాయం జరగలేదని మరియు ఎన్పిడిసిఎల్ పరిధిలో పనిచేస్తున్న కార్మికులు ఇదివరకు ఇదేబిల్లింగ్ ను 30రోజులు చేసేవాళ్ళం అని ఇప్పుడు అదేపనిని 15రోజులు చేయిస్తున్నారని దానివల్ల పనిభారం పెరిగిందని మరియు ఇదివరకు మెత్తం బిల్లింగ్ మీటర్ రీడర్స్ చేసేవారని ఇప్పుడు 1/3 అని చెప్పి మీటర్ రీడింగ్ చేసే పనిలోంచి ఒకభాగాన్ని యజమాన్యం చేస్తుందని దానివల్ల వచ్చే డబ్బులు కూడా రావడం లేదని కాబట్టి యాజమాన్యాన్ని 1/3 విధానాన్ని రద్దు చేయాలని దానితో పీసురేటు రద్దు చేసి యాజమాన్యం ద్వారా ఈపిఎఫ్ ఈఎస్ఐ కల్పించాలని కనీస వేతనాలు అమలుచేసేవిధంగా కృషి చేయాలని సీఎండికి తెలిపారు.సిఎండి సానుకూలంగా స్పందిస్తూ కొంచెం సమయం కావాలని ప్రభుత్వంతో మరియు యాజమాన్యంతొ మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.ఈకార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు దోమకొండ సునీల్ కుమార్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుమ్మడి వెంకటేశ్వర్లు,రాష్ట్రఉపాధ్యక్షులు వేమూరి వీరయ్య, బూరాల చిరంజీవరావు ,సహాయ కార్యదర్శులు వెలిసేటి రాజా,ఇమ్మడి విజయ్ కుమార్, ఎలుకటి ప్రకాష్ ,నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్.నోరు అదుపులో పెట్టుకో

**-మాజీమంత్రివి నీకు మరి ఇంత ఓర్వలేనితనమా?**
**-కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు యండి ఫరాజ్**



తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి మూడు నెలలు కూడా కావడం లేదు ప్రతిపక్ష నాయకులు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు, ఇకనైనా మీ మత్తువదలండి మీఅధికారం పోయిందని ప్రజాప్రభుత్వం వచ్చిందని గుర్తించండి.రేవంత్ రెడ్డి ని ముఖ్యమంత్రిగా ముందే ప్రకటిస్తే వందసీట్లు మాకే వచ్చేవి ల్యాండ్, సాండ్, లిక్కర్ మాఫీయా కేటుగాల్లు. మీరు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురించి మాట్లాడుతారా నమ్మి పదేళ్ళు అధికారం ఇచ్చిన తెలంగాణ ప్రజలకు మీరు చేసిన ద్రోహం గడప గడపకు తెలిసిపోయింది.ఇప్పటికైనా బుద్ధితెచ్చుకొని.చెంపలు వేసుకొని,యాదగిరి నర్సింహస్వామివారి,కురవి వీరభద్రస్వామివారి పాదాలమీదపడి క్షమాపణలు చెప్పండి అని ఎద్దేవా చేశారు ఆరు గ్యారంటీల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు నూరైనా నూరు వారైనా ప్రతి పథకాలు ప్రజలకు అందేలా రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు జరుగుతుందని ఉచిత బస్సు మహిళలు ఎంతో సంతోషంగా ప్రయాణిస్తున్నారని అడిగి తెలుసుకోండి అప్పుడు తెలంగాణ ప్రజలు మీకల్వకుంట్ల కుటుంబాన్ని క్షమించే అవకాశం ఉంది మత్తులో మతితప్పి మాట్లాడితే.. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు మరింత గట్టిగా మీకు బుద్ధిచెబుతారని హెచ్చరించారు

# ఏసిపి నీ కలిసిన అల్లం బాల కిషోర్ రెడ్డి

వరంగల్,బ్యూరో (తరంగాలు ):- వరంగల్ జిల్లా కేంద్రంలోని మామునూర్ ఏసిపి సతీష్ బాబు ని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు అల్లం బాల కిషోర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కొమ్ము శ్రీకాంత్, విలాసాగరం రాజేష్ మద్రి క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు..






# తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలి

**-వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**



వరంగల్ బ్యూరో ( తరంగాలు ):- వేసవి కాలం దృష్ట్యా ఎక్కడ కూడా తాగునీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు చర్యలు చేపట్టాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్, ఇతర అధికారులతో వేసవి కాలంలో తాగునీటి గురించి సమ్మర్ యాక్షన్ ప్లాన్ పై కలెక్టర్ సిక్తా పట్నాయక్, అధికారులతో కలిసి ఎమ్మెల్యే సమన్వయ సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ నగరంలో తాగునీటి పైపులైన్ల లీకేజీ సమస్య ఎక్కువ ఉందని, వాటి మరమ్మత్తు పనులను వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ధర్మసాగర్, వడ్డేపల్లి, కేయూ ఫిల్టర్ బెడ్ల నుండి తాగునీటి సరఫరా బాగుండే విధంగా చర్యలు చేపట్టాలని, ఆ ఫిల్టర్ బెడ్ల అధికారులు, సిబ్బంది అప్రమత్తం చేయాలని సూచించారు. తాగునీటి సమస్యలు రాకుండా ప్రతి రోజు ఈ అంశం పై అధికారులు సమీక్షించాలని అన్నారు. అదేవిధంగా నయీమ్ నగర్ నాలా అభివృద్ధి పనులు జరిగేటప్పుడు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ పోలీసులు చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రజలకు, ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా దారి మళ్ళింపునకు ఉన్న ప్రత్యామ్నాయ మార్గాలను చూడాలన్నారు. నయీమ్ నగర్ నాలా అభివృద్ధి పనులు ప్రారంభం కానున్న నేపథ్యంలో ట్రాఫిక్ డైవర్షన్ అంశంపై ట్రాఫిక్ సీఐ సీతా రెడ్డి ని ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా రానున్న రంజాన్ పండుగ, సాగునీటి కి సంబంధించిన అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో వరంగల్ సెంట్రల్ జోన్ డిసీపీ ఎం. ఎ. భారీ, ఏసీపీ కొత్త దేవేందర్ రెడ్డి, డీఎంహెచ్వో డాక్టర్ సాంబశివరావు, మైనార్టీ వెల్ఫేర్ డిడి మేన శ్రీను, జిడబ్ల్యూఎంసి ఎస్ఈ ప్రదీప్ చంద్ర, కృష్ణారావు, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ వెంకన్న, ఈఈ రాజయ్య, ఎలక్ట్రికల్ ఈఈ సంజయ్, ఇరిగేషన్ అధికారులు ఆంజనేయులు, హర్షవర్ధన్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హైమాక్స్ లైట్లను ప్రారంభించి జెడ్పీటీసీ ఇల్లదుల బేబీ శ్రీనివాస్ పిఎసిఎస్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు.

తరంగాలు/జనగామ జిల్లా ప్రతినిధి: జాఫర్ ఘడ్ మండలం లోని వివిధ గ్రామాలలో 3 లక్షల 60 వేల రూపాయల జడ్పీటీసీ నిధులతో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేశారు.సోమవారం పిఎసిఎస్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు తో కలిసి జడ్పిటిసి ఇల్లధుల బేబీ శ్రీనివాస్ ఓబుళాపురం, ముగ్ధం బండ తండ,తిమ్మంపేట గ్రామాలలో ఏర్పాటుచేసిన హై మాక్స్ లైట్లను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ కన్నెబోయిన కుమారస్వామి, మాజీ ఎంపీటీసీ గబ్బేట దేవదాసు, గబ్బేట శివయ్య, దొంతమాల సంతోష్, గిరగాని రాజు, అజూరు వెంకన్న, అంగిడి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**-పరీక్షల సమయంలో విద్యార్థులకు హాల్ టికెట్స్ ఇవ్వని కళాశాలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి**
**-ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ల్యాదల్ల శరత్**




వరంగల్,బ్యూరో (తరంగాలు ):- ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని, అదేవిధంగా పరీక్షల సమయంలో విద్యార్థులకు హాల్ టికెట్స్ ఇవ్వని కళాశాలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ వరంగల్ జిల్లా కార్యదర్శి ల్యాదల్ల శరత్ ప్రభుత్వాన్ని కోరారు.వివరాల్లోకి వెళ్ళితే.. స్థానిక వరంగల్ శివనగర్ తమ్మర భవన్ లో జరిగిన ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని శరత్ మాట్లాడుతూ ఈనెల 28 వ తేదీ నుండి మొదలుకొని మార్చి 19వ తేదీ వరకు జరుగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటర్ పరీక్షలలో మొదటి,రెండవ సంవత్సరాలకు సంబంధించి సుమారు వేలాదిమంది విద్యార్థులు హాజరవుతున్నారని, పరీక్ష కేంద్రాలలో మాస్ కాపీయింగ్ జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని,పరీక్షా కేంద్రంల వద్ద సీసీ టీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు.సమస్యాత్మక ప్రాంతాలలో ఉన్న పరీక్షా కేంద్రాల వద్ద ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయాలని,పరీక్షా కేంద్రాలకు హాజరయ్యే విద్యార్థినీ,విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఆర్.టి.సి బస్సులు ఏర్పాటు చేయాలన్నారు.పరీక్ష కేంద్రాల వద్ద ఏవిధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అని,ఒక్కొక్క పరీక్ష కేంద్రాల వద్ద ఏఎన్ఎం లను, మంచినీటి సౌకర్యం,ఓఆర్ఎస్ ప్యాకెట్లు,మరుగుదొడ్లు, మూత్రశాలలు మౌలిక సదుపాయాలు అన్ని కల్పించాలన్నారు.పరీక్షా కేంద్రాలకు హాజరయ్యే విద్యార్థినీ, విద్యార్థులకు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.అదేవిధంగా పరీక్షల సమయంలో విద్యార్థులకు హాల్ టికెట్స్ ఇవ్వని ప్రైవేట్ కళాశాలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు జిల్లా సహాయ సాగర్, మౌటం శివ కుమార్,సంతోష్, రాజేష్,నీవిల్,అభిరామ్,ప్రభాస్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు

# ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి వరంగల్ జిల్లా అధ్యక్షులుగా చందా జగదీశ్వర్

**-కొలువైన ఏసిపిఎస్ నూతన కార్యవర్గంచే ప్రమాణ స్వీకారోత్సవం**




వరంగల్ బ్యూరో, (తరంగాలు ):- వరంగల్ జిల్లా ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి నూతన కార్యవర్గం సోమవారం ఎంపిక చేశారు. ఎసిపిఎస్ కన్వీనర్ దేవ అరవింద్ బాబు అధ్యక్షతన స్థానిక ఏవివి కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎసిపిఎస్ జాతీయ అధ్యక్షులు,ఫౌండర్ గందె ప్రేమ్ కుమార్,రాష్ట్ర అధ్యక్షులు బొద్దుకూరి కిరణ్ కుమార్లు హాజరై ఎన్నికైన నూతన కార్యవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి వరంగల్ జిల్లా అధ్యక్షులుగా చందా జగదీశ్వర్,కార్యదర్శిగా గదే వాసుదేవ్,కోశాధికారిగా సిహెచ్ నాగరాజు లతో పాటు మిగతా కార్యవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా ఎన్నికైన నూతన కార్యవర్గం ఆర్యవైశ్యుల అభ్యున్నతి కోసం ఏసీపిఎస్ తరపున అలుపెరుగని పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏసీపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చిట్టిమల్ల శ్రీనివాస్ రావు,జిల్లా అధ్యక్షులు భువనగిరి రాజన్న, సంయుక్త కార్యదర్శి వి నూతన కుమార్,జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ రమేష్,గుండా రాము,దార పూర్ణ, కార్యదర్శులు వాసుదేవ్, వెంకటేశ్వర్లు,రమేష్,ముఖ్య సలహాదారులు గుండ సంతోష్ కుమార్,హన్మకొండ జిల్లా అధ్యక్షులు యేలగందుల రాజు, ఎసిపిఎస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ నమోదుకు బర్త్ సర్టిఫికెట్ మినహాయించండి

పినపాక/తరంగాలు: పినపాక నియోజకవర్గంలోని వలస ఆదివాసి గుత్తి కోయలు నిరక్షరాస్యత కారణంగా ఎంతో మంది ఆధార్ నమోదు చేయించుకోలేదని, ప్రస్తుతం ఆధార్ నమోదుకు బర్త్ సర్టిఫికెట్ అడుగుతున్నారని. బర్త్ సర్టిఫికెట్ మినహాయించి గుత్తి కోయిలందరికి ఆధార్ నమోదు అవకాశం కల్పించాలని మణుగూరు సామాజిక కార్యకర్త కర్నె రవి కోరారు. ఈ మేరకు భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం, భద్రాచలం ఐటిడిఏ ఏపీవో లకు ఈరోజు నిర్వహించిన గ్రీవెన్స్ లో వినతిపత్రం సమర్పించారు. అనంతరం రవి మాట్లాడారు.. ఎన్నో ఏళ్లుగా వలస ఆదివాసీలు విద్యకు దూరమై సరైన అవగాహన లేకుండా ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ ఫలాలను పొందలేకపోతున్నారని, ప్రతిదానికి ఆధార్ తప్పనిసరి కావడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గుత్తి కోయలు బర్త్ సర్టిఫికెట్ లేకపోవడం వల్ల ఆధార్ నమోదు చేయించుకోలేకపోతున్నారని, స్థానిక రెవెన్యూ కార్యాలయాల నుండి అధికారుల ధ్రువీకరణ పత్రాలతో ఆధార్ నమోదుకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కరకగూడెం సిపిఐ పార్టీ సెక్రటరీ వంగరి సతీష్ పాల్గొన్నారు



# ఎర్రజెండా మార్గంలోనే ప్రజా సమస్యల పరిష్కారం అవుతాయి

**-బిజెపిని ఓడించడమే ఎర్రజెండా లక్ష్యం.**
**-కామ్రేడ్ కృష్ణ కుమారి ఆశయాలను కొనసాగిస్తాం.**
**-సంస్మరణ సభకు అధిక సంఖ్యలో హాజరైన ప్రజలు**





పినపాక/తరంగాలు
దేశంలో తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబించిందని దానిని ఓడించడమే కుంజ కుమారి కి అర్పించే నిజమైన నివాళు లని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి అన్నారు. సోమవారం పగిడేరులో కామ్రేడ్ కృష్ణకుమారి సంస్మరణ సభ మండల కార్యదర్శి కోడిశాల రాములు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ కమ్యూనిజంపై అచంచలమైన విశ్వాసం మనోనిబ్బరం కలిగిన కామ్రేడ్ కృష్ణకుమారి ధన్యురాలని అన్నారు. కమ్యూనిజం భావజాలం పునికి పుచ్చుకొని అచంచలమైన విశ్వాసంతో ప్రజల సమస్యలపై అంకితమై పనిచేసిన మహిళా అన్నారు. మహిళలను ఐక్యత చేయడం చాలా కష్టం అయినా సరే ఈ ప్రాంతంలో మహిళలను ప్రజలను సమస్యలను పరిష్కారం కోసం పోరాటం చేసిందన్నారు. సర్పంచ్ గా రెండుసార్లు ఎంపీటీసీగా పుస్తకాలు చదవకుండా ప్రజా సమస్యలను ప్రజలను చదివింది అన్నారు. ప్రశ్నించే తత్వాన్ని కమ్యూనిజం ద్వారా నేర్చుకుందన్నారు కేంద్ర ప్రభుత్వం హక్కులను హరించబడుతున్నాయన్నారు. బావ ప్రకటన స్వేచ్ఛపై దాడి జరుగుతుందన్నారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిపై కేసులు పడుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి కరువుతుందన్నారు. ఉపాధి హామీ పనికి నిధులు కేటాయించలేదన్నారు. ఆహార భద్రత లో ప్రపంచంలో 111 స్థానంలో ఉన్నామన్నారు. ఆహారం ఆహార భద్రత కరువైందన్నారు ఆకలి చావులు జీవించే హక్కు ఉండదన్నారు. మరో పోరాటం చేసి ప్రజల ప్రాణాలు కాపాడుకోవాల్సిన బాధ్యత కమ్యూనిస్టులపై ఉన్నదన్నారు. అందుకే ఎర్రజెండా బాటలో ప్రజా సమస్యలను పరిష్కరించబడతాయన్నారు. ఐక్యతతోనే దోపిడీ అరికట్ట పడుతుందని పిలుపునిచ్చారు. కింద కృష్ణకుమారి కి నివాళులర్పించారు. అనంతరం ఖమ్మం జిల్లా ఐద్వా కార్యదర్శి బుగ్గ వీటి సరళ 2005లో 200 మందితో మహిళలకు రాజకీయ క్లాసులు నిర్వహించిన ఘనత కృష్ణకుమారి కి దక్కిందన్నారు. మహిళా సమస్యలకు రాజకీయల కారణమని ఆనాడే రాజీకి రాజకీయ క్లాసు నిర్వహించింది అన్నారు. పార్టీలో పదవులు అలంకరణ కాకుండా ప్రజల కోసం ఆయుధంగా ఉపయోగించిందన్నారు. ఆమె మహిళగా కాకుండా ఒక పురుషుడు నాయకుడుగా పనిచేస్తుందన్నారు. పార్టీ ఇచ్చిన క్రమశిక్షణతో సమస్యలపై పోరాటం నిర్వహించిన వనిత అన్నారు. సహా ధర్మచారిగా కాకుండా మహిళలకు సమస్యలు పరిశీలించిందన్నారు. కుటుంబ సభ్యులు చనిపోతే ఏడవడమే కాకుండాకాకుండా ధైర్యంగా ఆమె ఆశయాలను పునుగుపుచ్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆశయాల కోసం ప్రతిజ్ఞ చేయాల్సిన అవసరం ఉందని ఆ పిలుపునిచ్చారు. కుటుంబం కోసం కాకుండా పార్టీకి తీరని తెలిపారు.

అనంతరం మాజీ పార్లమెంట్ సభ్యులు రాష్ట్ర కమిటీ నాయకులు మీడియం బాబురావు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పినపాక నియోజకవర్గం లో కమ్యూనిస్టు భావజాలం అధికంగా ఉన్న గ్రామం , ఉద్యమాలకు కూడా పేరుగాంచిన పగిడేరు అన్నారు. సిపిఎం తరఫున నిలబడి ఉద్యమాలు నిర్వహించి ప్రజాప్రతినిధిగా ప్రజల మనసులను తెలుసుకున్న వ్యక్తి కృష్ణకుమారి అని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా 1991 సంవత్సరంలో కమ్యూనిస్టు పార్టీ కూలిపోయిందని ఇక శాశ్వతంగా పెట్టుబడుదారి విధానమే కొనసాగుతుందన్న తరుణంలో 30 సంవత్సరాలు చైనా వియత్నం క్యూబా లాంటి దేశాలలో కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో ప్రజలకు అన్ని సౌకర్యాలు సమకూర్తున్నాయన్నారు. ప్రస్తుతం అమెరికాతో సహా అన్ని దేశాలలో పెట్టుబడుదారి విధానం తీవ్ర సంక్షోభంలో ఉన్నాయని అన్నారు. ప్రజల సమస్యలు పెరుగుతున్నాయి అన్నారు నిరుద్యోగం పెడుతుంది అన్నారు. సాంస్కృతిక ఇబ్బందులు కూడా పెరిగాయి అన్నారు. భారతదేశంలో స్వతంత్ర ఉద్యమ కాలనాటి నినాదాలు నెరవేరలేదన్నారు. నేడు కేంద్రంలో దుర్మార్గమైన పాలన కొనసాగుతుందన్నారు. వ్యక్తి స్వేచ్ఛపై ఆహార భద్రతపై దాడి జరుగుతుందన్నారు. భావ ప్రకటన స్వేచ్ఛను మంచివేస్తుందన్నారు. రాజ్యాంగం రూపొందించిన మూల సూత్రాలకు ప్రమాదం ఏర్పడిందన్నారు. కృష్ణకుమారి వీరత్వం కలిగిన మేలని అన్నారు. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య చావు పుట్టుకలు సహజమని అన్నారు. కొందరు కుటుంబం కోసం పాకులాడితే మరికొందరు సమాజ లో సమస్యలపై పోరాడుతారన్నారు. కుటుంబం కోసం పనిచేసే వ్యక్తులు కొంతకాలం మాత్రమే గుర్తింపు పోతారని చివరికి కుటుంబ సభ్యులు మర్చిపోతున్నారు. సమాజం కోసం పనిచేసే వారు ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోతారని అన్నారు. పెద్ద డిగ్రీలు చదువుకోలేక పోయిన ప్రజల సమస్యలను అధ్యయనం చేసిందన్నారు. ప్రజల కోసం పోరాటాలు చేసిందన్నారు. పదవి ఉన్నా లేకున్నా ప్రజల కోసం ఉద్యమాలు చేసింది అన్నారు. ఒకవైపు ఆరోగ్యంతో బాధపడుతూనే మంచానికే పరిమితమై చివరి వరకు పార్టీ కోసం పనిచేసిన వీర మహిళా అన్నారు. ఆమె ఆశయం కోసం ఈ ప్రాంత లో కమ్యూనిస్టు పార్టీకి ప్రత్యేకంగా సిపిఎం పార్టీకి తీవ్ర నష్టమని అన్నారు. ఉద్యమాలు ఉధృతం చేస్తామని అన్నారు. ఆమె ఆశయ సాధన కోసం కృషి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి మధు ఐద్వా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎం జ్యోతి సీనియర్ నాయకులు జిల్లా కమిటీ సభ్యులు గద్దల శ్రీనివాసరావు సీనియర్ నాయకులు గద్దల శ్రీనివాసరావు మండల కార్యదర్శులు పినపాక నిమ్మల వెంకన్న బూర్గంపాడు బత్తుల వెంకటేశ్వర్లు కొమరం కాంతారావు పాయం నరసింహారావు మండల కార్యదర్శి వర్గ సభ్యులు దామల్ల వెంకన్న, సత్రపల్లి సాంబశివరావు, ఉపతల నరసింహారావు, టీవీ ఎం వి ప్రసాద్, సర్గం బాల నరసయ్య, పగిడేరు శాఖ కార్యదర్శి పర్శిక పాపారావు, కృష్ణకుమారి భర్త కుంజ బాబురావు కుమారుడు కుంజ రాజా, సంధ్యారాణి ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు గుడిపూడి కోటేశ్వరరావు కాంగ్రెస్ నియోజకవర్గ కోఆర్డినేటర్ కాటుబోయిన టిఆర్ఎస్ నాయకులు గువ్వా రాంబాబు తదితరులు పాల్గొన్నారు అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు ప్రజలు పాల్గొన్నారు.

## ఎర్రగుంట గ్రామాన్ని సందర్శించి సమస్యలు తెలుసుకున్న ఎంపీఓ





పినపాక/తరంగాలు: పినపాక మండలం ఉప్పాక గ్రామపంచాయతీ పరిధిలో గల వలస ఆదివాసి గ్రామం ఎర్రగుంటలో ఎంపీఓ వెంకటేశ్వరరావు పర్యటించారు. వలస ఆదివాసీలను అడిగి అక్కడ సమస్యలు తెలుసుకున్నారు. ఆ గ్రామంలో ఆదివాసీలు ఆయనకు తాగునీటి సమస్యను, గ్రామంలో గల పాఠశాలలో గల సమస్యను గ్రామస్తులు తెలియజేశారు. గ్రామంలో ఉన్న రెండు బోర్వెల్ లు పూర్తిగా నీరు రావడంలేదని తెలియజేశారు. ఆ ప్రదేశాన్ని సందర్శించిన ఎంపీఓ ఫ్లషింగ్ చేస్తే నీరు వచ్చే అవకాశం ఉందన్నారు. అలాగే ఓపెన్ బోర్ ఉంటే దానిని పరిశీలించారు. రెండు రోజుల్లో తాగునీటి సమస్యను పరిష్కరిస్తానని ఆయన వారికి తెలియజేశారు. అనంతరం అక్కడ గ్రామంలో నిర్వహిస్తున్న పాఠశాలను సందర్శించి విద్యార్థులకు బిస్కెట్ ప్యాకెట్లను అందజేశారు. గ్రామంలో అంగన్వాడి పాఠశాల అందుబాటులో లేకపోవడంతో ఉప్పాక గ్రామం వచ్చి పోవడం ఇబ్బందిగా ఉందని ఆయనకు గిరిజనులు తెలియజేశారు. సంబంధిత అంగన్వాడీ సిబ్బందితో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని తెలియజేశారు. తన పరిధిలో ఉన్న ప్రతి సమస్యను వీలైనంత త్వరలో పరిష్కరిస్తానని తెలియజేశారు. గ్రామంలో ఇతర సమస్యలు ఏమున్నా తన దృష్టికి తీసుకు వస్తే తన పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరిస్తారని వారికి తెలిపారు. ప్రతిరోజు గ్రామంలో బ్లీచింగ్ పనులు సైతం చేయాలని సెక్రెటరీలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీలు అశోక్, కృష్ణమూర్తి, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ చైర్మన్ లేదా గిరిజన శాఖలో నామినేటెడ్ పదవి ఇవ్వాలి

**-వినతి పత్రాన్ని సమర్పించిన టిపిసిసి సభ్యులు దసురు నాయక్**



తరంగాలు/కేసముద్రం/సోమవారం హైదరాబాదులోని కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ గాంధీ భవన్ లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్చార్జి దీప దాస్ మున్సి ని, మరియు ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి ని మరియు రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన టిపిసిసి సభ్యులు గుగులోతు దసురు నాయక్ గత 30 సంవత్సరాలుగా మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలోని కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడుతూ పార్టీని నమ్ముకుని పార్టీ ఆదేశాలను సిద్ధాంతాలను క్రమశిక్షణగా పాటిస్తూ అధికార ప్రతిపక్షంలో ఉన్న కానీ పేద ప్రజలకు అండగా ఉంటూ పేద ప్రజలకు అన్యాయం జరిగే ప్రతిచోట కాంగ్రెస్ పార్టీ తరఫున నా వంతుగా కృషి , చేస్తూ ప్రజలకు నిత్యము అందుబాటులో ఉంటున్న నాకు కేసముద్రం మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వాలని లేదా గిరిజన శాఖలో ఏదైనా నామినేటెడ్ పదవి ఇవ్వాలని తన బయోడేటాను తెలియజేస్తూ వినతి పత్రం అందజేసిన టిపిసిసి సభ్యులు గుగులోతు దసురు నాయక్ , ఈ సందర్భంగా రాష్ట్ర ఇన్చార్జి ధూప దాస్ మున్సి మరియు మంత్రులు సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు.

## గల్ఫ్ దేశంలో అదృశ్యం అయిన వ్యక్తి

**– వ్యసనాలు మనకపోతే ఏమోతుంది**



కామారెడ్డి / తరంగాలు. : కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం బట్టుతండా గ్రామానికి చెందిన రాతుల రమేష్ (39) అనే వ్యక్తి ఫిబ్రవరి 15 న దుబాయ్ లోని అబుదాబీ దేశానికి పొట్టకూటి కోసం వెళ్లాడు . ఉన్న ఊరిలో సరైన ఉపాధి లేక ఇదే నెలలో గల్ఫ్ బాట పట్టాడు.మంచి ఆరోగ్యంతో ఉన్న ఆ వ్యక్తి పొట్ట చేతపట్టి, కుటుంబ పోషణ కోసం ఫిబ్రవరి 22 నుండి మతిస్థిమితం కోల్పోయిన అతను ఎక్కడ ఉన్నాడో తెలియని పరిస్థితి అని కంపెనీ లో ఉన్న అతను సోషల్ మీడియా ద్వారా ఫోన్ ద్యార సమాచారన్ని అందజేశారు. సమాచారం నిజమేనని కుటుంబ సభ్యులు చెప్పారు . ఈవార్త విన్న కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. బట్టు తండా గ్రామం లో విషాద చాయలు అలుముకున్నాయి. అతను ఎక్కడ ఉన్నాడో , తిన్నాడో లేదోనని కుటుంబ సభ్యులు విలపిస్తు న్నారు. మతిస్థిమితం లేని వ్యక్తి కామారెడ్డి జిల్లా కు చెందిన వ్యక్తులకు అబుదాబీ లో గుర్తుతెలి యని ప్రదేశంలో కనిపించడంతో వైద్యం కోసం అక్కడ ఉన్న ప్రభుత్వా ఆసుపత్రికి తరలించారని తెలిపారు. ఎలగైనా తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు గల్ఫ్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, రాష్ట్ర ప్రభుత్వం రాతుల రమేష్ ను స్వదేశానికి రప్పించాలని కుటుంబ సభ్యులు వేడుకున్నారు

# ఇంటర్మీడియెట్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**-ఈ నెల 28 నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం**
**-ఒక నిమిషం ఆలస్యమైనా అనుమతించరు**
**-జిల్లా ఇంటర్మీడియెట్ విద్య అధికారి శాఖ శ్రీనివాస్...**



తరంగాలు/జనగామ జిల్లా ప్రతినిధి: ఇంటర్మీడియేట్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఇంటర్మీడియెట్ విద్య అధికారి శాఖ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టరట్ లోని డీఐఈవో కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ నెల 28 నుంచి మార్చి 16 వరకు ఇంటర్మీడియేట్ పరీక్షలు జరుగుతాయన్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారని అన్నారు. జిల్లాలో (మొదటి, రెండవ) సంవత్సరం కలిపి మొత్తం 9140 మంది విద్యార్థులు ఈ పరీక్షలు రాయనున్నారని తెలిపారు. కావున మొదటి సంవత్సరం నుంచి జనరల్ విద్యార్థులు మొత్తం 3166, వొకేషనల్ విద్యార్థులు 1197 మంది పరీక్షలకు హాజరు కానున్నారన్నారు. అదే విధంగా రెండవ సంవత్సరం నుంచి జనరల్ విద్యార్థులు 3578, వొకేషనల్ విద్యార్థులు 1198 మంది పరీక్షలు రాయనున్నట్లు వివరించారు. జిల్లాలో మొత్తం 18 పరీక్ష కేంద్రాలను కేటాయించినట్లు తెలిపారు. ఒక ఫ్లయింగ్ స్క్వాడ్, ఇద్దరు సిట్టింగ్ స్క్వాడ్ లను నియమించినట్లు తెలిపారు. అలాగే హాల్ టికెట్, పెన్, పెన్సిల్, రబ్బర్, ఎగ్జామ్ ప్యాడ్, మాథెమాటికల్ పరికరాలు పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించనున్నట్లు వివరించారు. నోటు బుక్కులు, సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలకు పరీక్ష కేంద్రాల్లోకి అనుమతి లేదని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాలు సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉంటాయన్నారు. జిల్లాలో జనగామ మండలానికి (10,) నర్మెట్ట కు ఒకటి, స్టేషన్ ఘనపూర్ కు 3, జాఫర్గడ్ కు ఒకటి, పాలకుర్తి కి ఒకటి, కొడకండ్ల కు ఒకటి, దేవరుప్పుల కు ఒకటి మొత్తం (18) పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వెబ్ సైట్లో నుంచి హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. అనంతరం పరీక్షల కోసం విద్యార్థులు పడే మానసిక ఒత్తిడి నుంచి బయటపడేందుకు (14416) టోల్ ఫ్రీ నంబర్ కు సంప్రదించాలని కోరారు. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ద్వారా నిపుణులు తగు సలహాలు, సూచనలు అందిస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయరాజు, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో నీటి ఎద్దడిని అధిగమించాలి

పర్వతగిరి(తరంగాలు)బీ–పర్వతగిరి మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులు మరియు ఫీల్డ్ అసిస్టెంట్లకు సమీక్ష సమావేశాన్ని ఎంపీడీవో శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు వేసవిలో నీటి ఎద్దడి రాకుండా చూడాలని సూచించారు. గ్రామాలలోని బోర్ వెల్స్ మరియు మోటార్లను బాగు చేయించుకొని ఉండాలి అని తెలిపారు మరియు పైపులైన్ లీకేజీలను గేటు వాల్ లీకేజీలను రిపేర్లు చేయించు కోవాలని ఆదేశించారు. గ్రామ ప్రజలకు వేసవిలో నీటి ఎద్దడి రాకుండా పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు సూచనలు ఇచ్చారు మరియు ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లకు తప్పనిసరిగా లేబర్ వంద మందికి తగ్గకుండా తీసుకురావాలని ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పని జరిగే విధంగా చూడాలని అన్నారు.పని ప్రదేశంలో మంచినీటి వసతి మరియు షెడ్ నెట్ వసతి కల్పించాలన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



తరంగాలు Tharangalu Daily News Paper RNI . TELTEL / 2022 / 83463

# విజయ సంకల్ప యాత్ర ను విజయవంతం చేయండి

-బిజెపికి సంపూర్ణ మద్దతు ఇవ్వండి - మరోసారి మోడీని గెలిపించండి...
- వరంగల్ పశ్చిమ నియోజకవర్గం డివిజన్ నాయకులతో విజయ సంకల్ప సభ సన్నాహక సమావేశం.
- ముఖ్య అతిధులుగా పాల్గొన్న బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ రెడ్డి, వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రభారి డా.వి.మురలీధర్ గౌడ్, మాజీ మేయర్ డా.టి. రాజేశ్వర్ రావు.



తరంగాలు/హన్మకొండ జిల్లా ప్రతినిధి:హనుమకొండ హంటర్ రోడ్ దీన్ దయాళ్ నగర్ లోని బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో మార్చ్ 01వ తేదిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో జరిగే విజయసంకల్ప యాత్ర యొక్క సన్నాహక సమావేశం బిజెపి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ కందగట్ల సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రభారి డా.వి.మురలీధర్ గౌడ్, మాజీ మేయర్ డా.టి. రాజేశ్వర్ రావు తో కలిసి హన్మకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ రెడ్డి పాల్గొన్నారు.రానున్న పార్లమెంట్ ఎన్నికలలో విజయమే లక్ష్యంగా బిజెపి రాష్ట్ర నాయకత్వం అధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న విజయ సంకల్ప యాత్ర లో భాగంగా కాకతీయ - భద్రకాళీ క్లస్టర్ బస్సు యాత్ర మార్చ్ నెల 1వ తేదీన వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోకి ప్రవేశిస్తుంది అని, అదే రోజు ఉదయం 10:00 గంటలకు హనుమకొండ వెయ్యి స్థంబాల ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం హనుమకొండ చౌరస్తా లో ఉదయం 10:30 గంటలకు కార్నర్ మీటింగ్ ఉంటుందని , మీటింగ్ అనంతరం వయా పోలీస్ హెడ్ క్వార్టర్స్, అమరవీరుల స్థూపం, నుండి కాజీపేట వరకు బైక్ ర్యాలీ ఉంటుందని,ఈ యొక్క యాత్రలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో నీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని యాత్రను విజయవంతం చేయాలని బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ రెడ్డి పిలుపునిచ్చారు..

బిజెపి వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రభారి మాట్లాడుతు ఈరోజున భారతీయ జనతా పార్టీకి పట్టం కట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరు ప్రత్యేకంగా ప్రజలను కలిసి కేంద్ర ప్రభుత్వం యొక్క సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలని, ఈ యొక్క యాత్ర విజయవంతం కొరకు ప్రతి డివిజన్ ఇంఛార్జి బాద్యతగా అధిక జన సమీకరణ చేయాలని అన్నారు. ఈ యొక్క సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావుల కిషన్, జిల్లా ప్రధాన కార్యదర్శి దేశినీ సదానందం గౌడ్, నియోజకవర్గ ప్రభారి నరెడ్ల ప్రవీణ్ రెడ్డి, కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్, మాజీ కార్పొరేటర్లు రావుల సుదర్శన్, మిద్దేల బాబు, జిల్లా పదాధికరులు, వివిధ డివిజన్ అధ్యక్షులు, ఇంఛార్జిలు, తదితరులు పాల్గొన్నారు.

## గోపా సభ్యుడు సుధాకర్ గౌడ్ కుటుంబానికి ఆర్థిక సహాయం


-రూ.20వేలు అందజేసిన జిల్లా అధ్యక్షులు చిర్ర రాజు గౌడ్...



తరంగాలు/హన్మకొండ జిల్లా ప్రతినిధి:
జిల్లా గోపా కమిటీ సభ్యులు మెరుగు సుధాకర్ గౌడ్ ఇటీవల గుండె పోటు తో మృతి చెందాడు.విషయం తెలుసుకున్న గోపా జిల్లా అధ్యక్షులు డా. చిర్ర రాజు గౌడ్ ఆధ్వర్యంలో సుధాకర్ గౌడ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి,ఓదార్చారు. ఆ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. హనుమకొండ జిల్లా గోపా కమిటీ సభ్యుల సహకారం తో మెరుగు సుధాకర్ గౌడ్ భార్య,కూతురికి రూపాయలు 20వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గోపా జిల్లా గౌరవ అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ళపెల్లి సురేష్ గౌడ్,జిల్లా కమిటీ సభ్యులు కోలా ప్రతాప్ గౌడ్,పంజల మధు గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాల తనిఖీ చేసిన వర్ధన్నపేట ఏసీపీ

తరంగాలు /జనగామ జిల్లా ప్రతినిధి : ఈనెల 28 నుంచి వచ్చే నెల 14 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా సిపి ,డీసీపీ ఆదేశాల మేరకు సోమవారం ఎసిపి వర్ధన్నపేట నరసయ్య, సిఐ వర్ధన్నపేట సూర్యప్రకాష్ ప్రభుత్వ కళాశాల ను సందర్శించారు. సీసీ కెమెరాలు చుట్టుపక్కల పరిసరాలను పరిశీలించి జూనియర్ కాలేజ్ యొక్క స్టాఫ్ తో పాటు పోలీస్ సిబ్బందికి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు.28 ఫిబ్రవరి నుంచి గౌడ్ ఎగ్జామినేషన్ సెంటర్ పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు.




## త్రిపుర గవర్నర్ కు సన్మానం...

- శ్రీ భద్రకాళీ అమ్మవారి చిత్రపటం బహూకరించిన రావు పద్మ రెడ్డి...



తరంగాలు/హన్మకొండ జిల్లా ప్రతినిధి:త్రిపుర గవర్నర్ గా నియమితులైన నల్లు ఇంద్రసేన రెడ్డిని ఓరుగల్లు సిటిజన్స్ ఫోరం అధ్వర్యంలో హనుమకొండ హంటర్ రోడ్ లోని డి కన్వెన్షన్ సెంటర్ లో జరిగిన పౌర సన్మాన కార్యక్రమంలో బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ రెడ్డి పాల్గొని త్రిపుర గవర్నర్ ఇంద్రసేన రెడ్డి ని శాలువ తో సత్కరించి శ్రీ భద్రకాళీ అమ్మవారి చిత్రపటం బహూకరించారు.

## టీటీడీ ఉద్యోగులకు తీపి కబురు

తరంగాలు తిరుమల : తిరుమల, తిరుపతి దేవస్థానం పాలక మండలి సమావేశం చైర్మన్ కరుణాకర రెడ్డి అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఈ సమావేశంలో టీటీడీలో పనిచేస్తున్న కాంట్రాక్టు, సొసైటీ ఉద్యోగులపై వరాల జల్లు కురిపించారు. సుమారు 15 వేల మందికి జీతాలను పెంచుతూ బోర్డు తీర్మానం చేసింది. వీరికి రూ.3వేల నుంచి రూ.20 వేల వరకు వేతనం పెరుగుతుందని చైర్మన్ కరుణాకర రెడ్డి వెల్లడించారు. పారిశుధ్య, పోటు, ఉగ్రాణం, వేద పాఠశాలలు, శిల్పకళాశాలతో పాటు వివిధ విభాగాల్లో పనిచేస్తున్న ఆరు వేల మంది కాంట్రాక్టు, సొసైటీ, సంభావన ఉద్యోగులకు జీతాలు పెంచుతున్నట్లు ఆయన తెలిపారు. రెగ్యులర్, రిటైర్డ్ ఉద్యోగుల 30 ఏండ్ల ఇంటి స్థలాల కలను నిజం చేసి ఇంటి స్థలాలు పంపిణీ చేయించారు. మిగిలిన 9 వేల 750 మందికి కూడా వారి కేడర్, సీనియారిటీ ని బట్టి జీతాలు పెంచుతూ సోమవారం జరిగిన బోర్డు సమావేశంలో ఆమోద ముద్ర వేశారు.

- ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులందరికీ ఉద్యోగుల క్యాంటీన్లో భోజనం

టీటీడీ లో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులకు తిరుమల ఎంప్లాయిస్ క్యాంటీన్లో రెగ్యులర్ ఉద్యోగులతో పాటు ఇక మీదట రాయితీ ధరలతో అల్పాహారం, భోజనం అందించడానికి సమావేశం నిర్ణయం తీసుకుంది.

## మేడారంలో 2 లక్షల మెడిమిక్స్ సబ్బులు పంపిణీ...



తరంగాలు/ములుగు:ములుగు జిల్లా మేడారం సమ్మక్క సారలమ్మ జాతరలో మెడిమిక్స్ కంపెనీ వారు కొండ రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో 2 లక్షల మేడిమిక్స్ సబ్బులు జంపన్న వాగు దగ్గరలో జాతరకు వచ్చే భక్తులకు అందజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో కొండా రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ మేడిమిక్స్ సేల్స్ పెంచడం కోసం బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పేర్న ప్రవీణ్ కుమార్,ప్రదీప్,సందీప్ ,సుకేష్,పాషా ,రమేష్, తదితరులు పాల్గొన్నారు

## నిర్లక్ష్యంగా రోడ్డు పనులు ప్రమాదాల గురవుతున్న రైతులు..!





తరంగాలు/కేసముద్రం/
సోమవారం ప్రజావాణి లో భాగంగా నూతనంగా నిర్మిస్తున్న రోడ్డు మరమ్మత్తు పనులను త్వరగా పూర్తిచేసి అటుగా వెళ్లే రైతులను ఇబ్బందుల గురి కాకుండా రోడ్డు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని కేసముద్రపు గ్రామానికి చెందిన పలువు రైతులు మహబూబాద్ జిల్లా కలెక్టర్ ఆఫీస్ నందు వినతి పత్రం సమర్పించారు. కేసముద్రం విలేజ్ బస్టాండ్ సెంటర్ ఎన్టీఆర్ విగ్రహం నుండి కలువల వరకు గత ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా ఐటీడీఏ నిధుల నుండి నూతనంగా ఏర్పాటు చేసిన రోడ్డు నిర్మాణంలో క్యూ సి ఐ క్వాలిటీ కంట్రోల్ బోర్డ్ సూచనలు పాటించకుండా మిల్లు వరకు కల్వల కెనాల్ వరకు నాణ్యత లోపంతో కంకర పైన తేలడం వలన నోరులేని మూగజీవాలు పశువులు గొర్రెలు పాదచారులు టూ వీలర్ పై ప్రయాణించే రైతులు గ్రామ ప్రజలు తరచూ కిందపడుతూ స్లిప్ అవుతూ ప్రమాదాలకు గురవుతున్న సంఘటనలు జరుగుతున్నాయని రైతులు ఆరోపిస్తున్నారు. రోడ్డు నాణ్యతతో కంకర నిర్మాణాన్ని రోలింగ్ చేసి తారు రోడ్డు ను త్వరగా పూర్తి చేసి ఆ దారి వెంట వెళ్లే రైతులను ప్రమాదాల గురి కాకుండా అధికారులు పనులను వేగవంతం చేయాలని రైతు గుండు దామోదర్ ఆధ్వర్యంలో రైతులందరూ ఏకగ్రీవంగా సంతకాల సేకరణలో పాల్గొన్న రైతులు కమటం కృష్ణమూర్తి లక్కాకుల సత్యనారాయణ పెద్దగోని అనసూర్య కొంత మనోహర్ తోట శ్రీనివాస్ తోట అఖిల్ లక్కాకుల అనిల్ తోట నాగన్న సుంకరబోయిన శివ తోట పెద్ద సదానందం తోట కుమారస్వామి కమటం ప్రభాకర్ ఎలుగల బోయిన అనిల్ కత్తెరసాల దేవేందర్ కాడబోయిన కృష్ణ కీర్తి సంపత్ కీర్తి సమ్మయ్య దాసరి అశోక్ గుండెల ఉప్పలయ్య అశోక యాకయ్ కొంత మహేందర్ రైతులు పాల్గొన్నారు.

## వైరా నదిలో నీళ్లు లేక అల్లాడుతున్న ఏటిపట్టు గ్రామాలు


-రాయపట్నం మహాదేవపురం ఇల్లూరు చిలుకూరు గ్రామాల్లో వైరా నది పక్కన నీళ్లు లేక విలవిల.
-డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కలగజేసుకుని వైరా నదికి నీటిని విడుదల చేయాలని ఆయా గ్రామ ప్రజల విన్నపం



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం జిల్లా : వైరాశివరాత్రి మహా పర్వదినం దగ్గరలోనే ఉండటంతో పుణ్యస్నాలాచరించడానికి ఏటిలో నీళ్లు లేకపోవడంతో ఆందోళనలో ఆయా గ్రామాల ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు.శివరాత్రి సందర్భంగా కూడలిలో పుణ్య స్నానాలు ఆచరించడానికి తెలంగాణ గ్రామాల నుంచి ఎక్కువ సంఖ్యలో భక్తులు వస్తుంటారు. ఇల్లూరు ఖమ్మంపాడు చిలుకూరు గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు ఎన్టీఆర్ జిల్లా కూడలి కి వస్తుంటారు.ఏటిలో నీళ్లు ఉండవేమో అనే భయం లో ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వేసవి పూర్తిగా రాకముందే నీళ్లు లేకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. ఏటి పక్కన యాసంగి పంట ఎండిపోతుందని రైతుల ఆందోళనకు గురవుతున్నారు.పశు వులు మూగజీవాలు నీళ్లు లేక ఇబ్బంది పడుతున్న ఈ సమయంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పట్టించుకుని వైరా నదికి నీటిని విడుదల చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## కుప్పంకు మేలు చేయని చంద్రబాబు రాష్టానికి ఏం చేస్తాడు

- వైఎస్ జగన్



తరంగాలు/అమరావతి : టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు సొంత నియోజవర్గమైన కుప్పం మేలు గురించి పట్టించుకోని వ్యక్తి రాష్ట్రానికి ఏం చేస్తారని ఏపీ సీఎం వైఎస్ జగన్ దుయ్యబట్టారు. సోమవారం కుప్పం నియోజకవర్గంలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. 35 సంవత్సరాలుగా కుప్పం ఎమ్మెల్యేగా, మంత్రిగా, ముఖ్యమంత్రిగా పనిచేసి నియోజకవర్గాన్ని ఏ మాత్రం అభివృద్ధి చేయలేకపోయారని, అటువంటి వ్యక్తి మరోసారి ఎమ్మెల్యేగా పోటీకి అర్హుడు కాదని పేర్కొన్నారు రాబోయే ఎన్నికల్లో మాజీ సీఎంను నిలదీయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. గడిచిన ఐదేండ్లలో కుప్పం నియోజకవర్గాన్ని వైసీపీ ప్రభుత్వం గణనీయంగా అభివృద్ధి పరిచిందని అన్నారు. కుప్పానికి కృష్ణ నీరును తీసుకొచ్చామని, పంచాయతీగా ఉన్న కుప్పాన్ని మున్సిపాలిటీగా, రెవెన్యూ డివిజన్గా మార్చిన ఘనత వైసీపీదేనని వెల్లడించారు. కృష్ణ నీటితో కుప్పం, పలమనేరు నియోజకవర్గాల్లో 110 చెరువులను నింపుతామని, ఒక టీఎంసీ నీటి నిల్వ సామర్థ్యంతో కుప్పంకు సాగు, తాగునీటి కష్టాలు తీరుస్తున్నామని పేర్కొన్నారు.